


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 16 జూలై 2025 | 14 పేజీలు


- మారణాయుధాలతో ఇరువర్గాల ఘర్షణ
- భార్యాభర్తల పంచాయతీలో దాడి
- ఇద్దరు మృతి.... మరో ఇద్దరి పరిస్థితి విషమం

# సుల్తానాబాద్ శివారులో
# కత్తిపోట్ల కలకలం





సూర్య- సుల్తానాబాద్

భార్యాభర్తల పంచాయతీలో ఇరువర్గాలు పరస్పరం కత్తులతో దాడి చేసుకోగా ఇద్దరు మృతి చెందిన ఘటన సుల్తానాబాద్‌లో కలకలం రేపింది. పంచాయతీలో ఇరువురి మధ్య మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకోవడంతో మోటం మల్లేష్(40), గాండ్ల గణేష్(35) అనే వ్యక్తులు మృతి చెందారు.వీరితో పాటు మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 2లో





## లొంగిపోయిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు
# ఆత్రం లచ్చన్న డీసీఎం చౌదరి అంకుభాయి

- అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు వారి సొంత గ్రామాలకు తిరిగి రండి
- లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు ప్రభుత్వం నుండి పునరావాసం కల్పిస్తాం
- ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవండి 2లో
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సూర్య-గోదావరిఖని



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు
# కృషి చేయాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సిరిసిల్ల పట్టణంలో 10వ తరగతి పిల్లలకు సైకిల్ పంపిణీ చేసిన బండి సంజయ్ 2లో

సూర్య రాజన్న సిరిసిల్ల


## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



### లొంగిపోయిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు

# ఆత్రం లచ్చన్న, డీసీఎం చౌదరి ఆంకుభాయి

**సూర్య-గోదావరిఖని:**
నిషిద్ధ సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆత్రం లచ్చన్న, డీసీఎం చౌదరి ఆంకుభాయి రామగుండం కమిషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లొంగిపోయిన మావో యిస్టులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటు వంటి వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సహాయ సహాకారాలు, లొంగిపోయిన మావో యిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను తెలుసు కుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీంతో తాము రామగుండం కమిష నరేట్ పోలీసులను ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ మేరకు సీపీ అంబర్ కిషోర్ ఝా లొంగి పోయిన మావోయిస్టుల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నార్త్ బస్తర్ డివిజన్ టెక్నికల్ టీం కు ఇంచార్జ్ గా వ్యవహ-రిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న అలియాస్ రాజప్ప మంచి ర్యాల జిల్లా కోటపల్లి మండలం పారపెల్లి గ్రామానికి చెందినవాడు. ఇతను 1983 సంవత్స రంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ లో దళ సభ్యునిగా చేరి చెన్నూర్ దళం లో పనిచేశాడు. 1988 సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొంది సిర్పూర్ దళానికి డిప్యూటీ కమాండర్ గా పనిచేశాడు. 1989 సంవత్స రంలో చౌదరి ఆంకుభాయి అలియాస్ అనితక్క ను వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పార్టీ అతడిని 1995 వ సంవత్సరంలో టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేసి పట్టణ ప్రాంతానికి పార్టీ పని నిమిత్తం పంపించారు. 2002 సంవత్సరంలో జిల్లా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది తిరిగి టెక్నికల్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యాడు.



2007 సంవత్సరంలో పార్టీ అతడిని మావోయిస్ట్ పార్టీ నార్త్ బస్తర్ డివిజనల్ కమిటీ టెక్నికల్ డిపార్ట్మెంట్ కు ఇంచార్జ్ గా నియమించింది. 2023 సంవత్సరంలో ఆత్రం లచ్చన్న మావో యిస్ట్ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడి గా పదోన్నతి లభించింది. లొంగిపోయే సమయం వరకు అతను అక్కడే పనిచేశాడు. ఆత్రం లచ్చన్న పై తెలంగాణ లోని వివిధ జిల్లా ల్లో 35 కేసులు ఉన్నట్లు సీపీ తెలిపారు. ఆత్రం లచ్చన్న సతీమణి చౌదరి ఆంకుభాయి అలియాస్ అనితక్క అలియాస్ లక్ష్మి మావోయిస్ట్ పార్టీ నార్త్ బస్తర్ డివిజనల్ కమిటీ టెక్నికల్ టీం లో డీసీఎం గా ఉన్నారు. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం ఆగరగుడా గ్రామానికి చెందిన ఆమె 1988 వ సంవత్స రంలో తన అన్న చౌదరి చిన్నన్న ప్రోత్సాహంతో పీపుల్స్ వార్ లో దళ సభ్యురాలిగా చేరి సిర్పూర్ దళం లో పనిచేసింది. సిర్పూర్ దళంలో పనిచేస్తుండగా సిర్పూర్ దళం డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్న ఆత్రం లచ్చన్న తో వివాహం జరిగింది. ఆ తర్వాత మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా డీసీఎం స్థాయి వరకు ఎదిగారు. చౌదరి ఆంకుభాయి పై కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లో 14 కేసులు ఉన్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెప్పారు. ఊరికి, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ తరుపున సీపీ కోరారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావా లని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వస్తే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. కొంత మంది వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరి స్తున్నారని, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని వారు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపట్ల చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. యువత, ప్రజలు మావోయిస్టు పార్టీకి, సంఘ ంవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. మావోయిస్టులు ఇప్పటికైనా ఆయు ధాలు, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మరో మారు సీపీ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోటపల్లి ఎస్సై రాజేందర్, నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి పిల్లలకు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, విద్యా, వైద్యం విషయంలో రాజకీయాల కతీత ంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నా మని అన్నారు. విద్యార్థుల జీవితంలో మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్ అందిం చామని అన్నారు.నాణ్యమైన సైకిల్ అందిస్తు న్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు.రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థు లకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని అన్నారు.





**- జిల్లా కలెక్టర్ ను ప్రశంసించిన కేంద్ర మంత్రి**
సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిబద్ధతతో పని చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న అధికారులు సహకరించే వారు కాదని, కానీ ప్రస్తుత కలెక్టర్ సహకరించడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నామన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహారాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగారని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకో వాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నా యని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నా రు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడు తూ, విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సైకిల్స్ పంపిణీ చేస్తున్నారని అన్నారు. చిన్నత నంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్దులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తు న్నామని పేర్కొ న్నారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ నుండి బతుకమ్మ ఘాట్ వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీని కేంద్ర మంత్రి బండి సంజయ్ జెండా ఊపి ప్రారంభిం చారు. విద్యార్థులతో కలిసి కొంత దూరం సైకిల్ సవారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి,పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, స్థానిక బిజెపి నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ శివారులో కత్తిపోట్ల కలకలం

**సూర్య- సుల్తానాబాద్**
భార్యాభర్తల పంచాయతీలో ఇరు వర్గాలు పరస్పరం కత్తులతో దాడి చేసుకోగా ఇద్దరు మృతి చెందిన ఘటన సుల్తానాబాద్ లో కలకలం రేపి ంది. వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన మోటం మారయ్య, లక్ష్మీ దంపతులకు గత 15 ఏళ్ల క్రితం వివాహం జరిగి ంది. ఇరువురి మధ్య మనస్పర్ధలు రావడంతో కొంతకాలంగా వేరువేరుగా ఉంటున్నారు. ఇరు కుటుంబ సభ్యులు మధ్య రాజీ కుదుర్చ డానికి సుల్తానాబాద్ శివారులోనీ నిర్మానుష్య ప్రాంతంలో పంచాయతీ నిర్వహించా రు. పంచాయతీలో ఇరువురి మధ్య మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకోవడం తో మోటం మారయ్య సోదరుడు మోటం మల్లేష్(40) అక్కడిక్కడే మృతి చెందరు. భార్య లక్ష్మి తరుపున వచ్చిన గాండ్ల గణేష్(35) అనే వ్యక్తి కి తీవ్రగాయాలు అవడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మృతి చెందాడు. భర్త మారయ్య తరపు బంధువులు మధునయ్య,సారయ్య లు తీవ్రంగా గాయాలు కావడంతో తో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపడుతున్నామని తెలిపారు. సంఘటన స్థలం లో పోలీసులు క్లూస్ టీం తో పరిశీలిస్తున్నారు.



## రోడ్డుకు ఇరువైపుల మట్టిపోయించిన ఏఈ

**సూర్య, సెంటినరీ కాలనీ**
సూర్య ఎఫెక్ట్
రామగిరి మండలం రత్నాపూర్ లోని దళిత కాలనీ లో సిమెంట్ రోడ్డుకు ఇరువైపుల మంగళవారం కాంట్రాక్టర్ మట్టి పోయించారు. ఈ నెల 3వ తేదీన "ఏఈ గారు....ఇటువైపు ఒకసారి చూడండి" అనే కథనానికి పంచా యతీరాజ్ ఏఈ వరలక్ష్మి స్పందించారు. ఈజీఎస్ పథకం ద్వారా వేసిన ఈ రోడ్డుకు సైడ్ బర్న్ కింద మట్టి పోయించారు. స్థానికులు హర్షం వెళ్లబుచ్చారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుడి నుండి 50వేల రూపాయలు కొట్టేసిన దొంగ అరెస్ట్

**సూర్య మంథని**
మంథని ఆర్టీసీ బస్టాండ్ లో సోమవారం విజ్జగిరి బానయ్య అనే ప్రయాణికుడి నుండి 50 వేల రూపాయలు నగదును ఒక దొంగ ఎత్తుకెళ్లాగా ఆ దొంగను మంథని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంథని ఎస్సై దేగ రమేష్ మాట్లాడుతూ సోమవారం ఉదయం మల్లేపల్లి గ్రామానికి చెందిన బానయ్య అనే వ్యక్తి బ్యాంకు నుండి 50 వేల రూపాయలు డ్రా చేసుకొని పని నిమిత్తం కరీంనగర్ కు వెళ్లడానికి మంథని బస్టాండు కు వచ్చి బస్సు ఎక్కాడు.ఆ తర్వాత కండక్టర్ టికెట్ డబ్బులు అడగగా తన ప్యాంటు జేబులో నుండి టికెట్ డబ్బులు తీసి ఇచ్చేందుకు చూసుకోగా తన వద్దనున్న 50 వేల రూపాయలు కనిపించడం లేదని,తను బస్సు ఎక్కే సమయంలో చాలామంది గుంపులుగాఉన్నారని ఆసమయంలో ఎవరో తన డబ్బులను దొంగిలించారని గ్రహించి మంథని పోలీస్ స్టేషన్లో వెంటనే ఫిర్యాదు చేశాడు. దీనిపై అన్ని విధాలుగా విచారణ చేసి దొంగతనానికి పాల్పడింది రామగుండం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన కోట రాజయ్య అనే వ్యక్తిని గుర్తించామన్నారు. ఆర్టీసీ సిబ్బంది సహకారంతో సిసి ఫుటేజ్ ఆధారంగా 50వేల రూపాయలు దొంగిలించిన కోట రాజయ్య మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో నివాసం ఉంటున్న ఆయనను అరెస్టు చేసి అతని వద్ద 29,500 రూపాయలను స్వాధీన పరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం అరెస్టు చేశామన్నారు. ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దొంగతనాన్ని అతి తొందరగా చేదించిన హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ శివకుమార్, ఆదేశ్‌లను మంథని ఎస్ఐ రమేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజులు అభినందించారు.



# పచ్చి రొట్టతో అధిక దిగుబడి...

**- భూమికి జీవం - రైతుకు లాభం - ఎరువుల ఖర్చు తగ్గించుకుంటున్న అన్నదాతలు**

**సూర్య గంభీరావుపేట**

రైతులు ఒకప్పుడు సేంద్రియ వ్యవసాయం చేసేవారు. దింతో ఏండ్ల తరబడి పంటలను సాగు చేసిన భూమి యొక్క స్వభావం మారేదికాదు. మారిన కాల పరిస్థితులకు అనుగుణంంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల ముగ్గు చూపుతూ వచ్చిన రైతులు అధిక దిగుబడుల కోసం రసాయనక ఎరువులు పురుగు మందులు విచక్షణ రైతంగా వాడడం మొదలు పెట్టడంతో, భూమి స్వభావంలో మార్పులు సంభవిస్తున్నాయి. భూమి నిస్సారంగా మారుతుంది. ప్రస్తుతం రైతులు భూమిని కాపాడుకుంటూ, రసాయనిక ఎరువులు, ఖర్చులు తగ్గించుకోవడం కొరకు పచ్చిరొట్ట వైపు మొగ్గు చూపుతున్నారు.

**- పచ్చి రొట్టతో లాభాలు..**

పచ్చిరొట్ట ఎరువును వాడటం వలన భూమి సారవంతం అవుతుంది. పంటల దిగుబడి పెరు



గుతుంది. రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. పచ్చి రొట్ట ఒక సేంద్రియ ఎరువు. ఇది నేల యొక్క సంతానోత్పత్తిని పెంచడానికి నేల నిర్మాణాన్ని మెరుగుపరచడానికి సహాయకారిగా పనిచేస్తుంది. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగా జను ము పిల్లి పెసర వంటి పంటలను రైతులు ఉపయోగిస్తున్నారు. ఈ పంటలను లేత పూత దశలో భూమిలో కలియదుంన్నటం వలన అవి కుళ్ళిపోయి నీళ్లలో కలిసిపోయి సేంద్రియ పదార్థాన్ని పెంచుతాయి తద్వారా భూమి సారవంతంగా మారుతుంది.

**- భూమి సారవంతం**

పచ్చిరోట్ట ఎరువు నీళ్లలో సేంద్రీయ పదార్థాన్ని పెంచుతుంది. నేల యొక్క నీటి నిలుపుదల సామర్థ్యాన్ని వాయు ప్రసరణను మెరుగుపరుస్తుంది. నేల సారవంతం అవడంతో పంటల దిగుబడి కూడా పెరుగుతుంది.

**- రసాయన ఎరువుల వాడకం తగ్గింపు...**

పచ్చిరొట్ట ఎరువు వాడటం వలన రసయన ఎరువుల వాడకం తగ్గుతుంది. ఇది పర్యావరణానికి రైతుల ఆరోగ్యానికి మంచిది. సేంద్రియ ఎరువులను వాడటం వలన రసాయన ఎరువులకు కొనుగోలుకు అయ్యే ఖర్చు తగ్గుతుంది.తద్వారా రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుంది.

**- జీలుగా 6ఎకరాల్లో సాగు చేశా..**



నాది గంభీరావు పేట. ప్రతి ఏటా జీలుగా సాగు చేస్తున్న. ప్రస్తుతం 6 ఎకరాల్లో జీలుగును సాగు చేసిన. ఎరువుల ఖర్చు చాలా తగ్గింది. యూరియా వాడకం చాలా తగ్గింది. పచ్చి రొట్టతో దిగుబడి కూడా పెరుగుతుంది.

**- గంట శ్రీనివాస్, రైతు, గంభీరావుపేట**

**- ఒక ఎకరంలో జీలుగా అలికిన..**



నాది నర్మాల, ఒక ఎకరంలో జీలుగా అలికిన.పూత దశ కు రాగానే ట్రాక్టర్‌తో కలియ దున్నుతా. జీలగ అల కడం వలన దిగుబడి పెరిగి, ఎరువుల ఖర్చు తగ్గింది.పచ్చి రొట్టతో ఒక ఎకరానికి రూ.5వేల వరకు ఖర్చు తగ్గింది.

**- బత్తిని గోవర్ధన్, రైతు, నర్మాల**

**- పచ్చి రొట్ట ఎరువులతో లాభం..**



పచ్చిరొట్ట ఎరువులు జీలుగా, జనుము, పెసర పైర్ల ను వేసుకుంటే నేల సారాన్ని పెంచుతుంది. దీంతో ప్రధాన పంటలలో రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. జీలుగా ఎకరానికి 12కేజీలు చల్లుకోవాలి. పచ్చి రొట్టతో నీళ్లలో కర్బన శాతం పెంచుతుంది. నత్రజనిని స్థిరీకరి స్తుంది.దీనివలన 20-30 శాతం నత్రజని (యూరియా)ను తగ్గించవచ్చు. చౌడును తగ్గిస్తుంది. పచ్చిరొట్టను పూత దశలో దున్నితే మంచి లాభం.

**- సలావుద్దీన్, వ్యవసాయాధికారి గంభీరావుపేట**

# బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ వాదన బలంగా వినిపించాలి

**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ - బీసీ రిజర్వేషన్ల ముసుగులో ముస్లిం రిజర్వేషన్ల పెంపు కుట్ర**

**- బీసీలకు జరుగుతున్న అన్యాయంపై త్వరలో ఉద్యమిస్తాం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బనకచర్ల ప్రాజెక్టు అంశంపై తెలంగాణ వాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా విన్పించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం కాబోతున్న నేపథ్యంలో ఆయన మంగళవారం సిరిసిల్లలో కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయ డాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకుపోవాలన్నారు.ఈ విష యంలో పార్టీలకతీతంగా తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.



**- బీసీ రిజర్వేషన్ల ముసుగులో ముస్లిం రిజర్వేషన్ల పెంపుకు కుట్ర**

బీసీల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం,12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు.మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధఅయినా ఆర్డినెన్స్ తీసుకువస్తామని చెప్పడం దుర్మార్గం అని అన్నారు.బీసీ సంఘాల నాయకులు రాజకీయాలను పక్కనపెట్టి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడాలని కోరారు. కాంగ్రెస్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, ఎర్రం మహేష్, బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ పాల్గొన్నారు.

## పంట పొలాలకు వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లకండి

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల భూక్య రాసి గుట్ట తండాలలో వీర్నపల్లి, గొల్లపల్లి అటవీ సెక్షన్ అధికారులు రంజిత్ కుమార్ సకారం బీట్ అధికారులతో కలిసి ప్రజలకు కామారెడ్డి అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తుందని నేపథ్యంలో ముందస్తుగా అటవీ సమీప వీర్నపల్లి గొల్లపల్లి సెక్షన్ పరిధిలోని గ్రామ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని అవగాహన మంగళవారం కల్పించారు.



పంట పొలాలకు వెళ్లే రైతులు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లండి, ఎక్కడైనా పులి కనిపించిన పాద ముద్రలు ఆన వాళ్లు కనిపిస్తే వాటికి భయపడకుండా సమీప అటవీ శాఖ అధికారికి సమాచారం ఇవ్వండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి గొల్లపల్లి అటవీశాఖ సెక్షన్ అధికారి రంజిత్ కుమార్, సకారం, బిట్ అధికారులు శ్రీకాంత్,తిరుపతి నాయక్, కిరణ్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ల డిప్యూటేషన్ రద్దు చేయండి

**- కలెక్టర్‌కు తల్లిదండ్రుల వేడుకోలు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేటమండలంలోని కనగర్తి ప్రాథమిక పాఠశాల (ఎస్టీకాలనీ) ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు జిల్లాకలెక్టర్, జిల్లా విద్యాధికారిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ కాలనీ పాఠశాలలో 23 మంది విద్యార్థులున్నారని. ఇందులో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు డెప్యూటేషన్ pai వేరే పాఠశాలకు కేటాయించారని అన్నారు. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని వాపోయారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని,ఇప్పుడు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు పంపిస్తే ఎలా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బెంద్రపు జ్యోతి, సభ్యులు లత, నవ్య, అంజవ్వ, భార్గవి, లత తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసిన కొదురుపాక గొర్రె కాపర్ల సంఘం సభ్యులు

**.సూర్య బోయినపల్లి**



కొదురుపాక గ్రామానికి చెందిన అనేకమంది గొర్రె కాపర్లు తమ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.పాత గ్రామం నుంచి ఆరెండర్ కాలనీకి వచ్చిన అనంతరం గొర్రె కాపర్లు అనేక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. గడిచిన ఎనిమిదేళ్ల కాలంలో వారి సమస్యలకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. ఈ సమస్యలపై మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కలవడం జరిగింది. గొర్రెల మేత కోసం ఐదు ఎకరాల స్థలాన్ని, గొర్రెల మంద కోసం షెడ్లను నిర్మించాలని ఎమ్మెల్యేని కోరడంతో వెంటనే జిల్లా కలెక్టర్ కు మాట్లాడటంతో పాటు లెటర్ రాశారు. గ్రామంలో 5 ఎకరాల స్థలాన్ని అతి త్వరలోనే కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గొర్రె కాపర్ల కోసం గొర్రెల మంద ఏర్పాటు చేసుకోవడానికి షెడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. గొర్రె కాపరుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్‌కి నాగుల వంశీ గౌడ్, సాలివాహన శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కంది కట్కూరు రైలు-బడిలో విద్యార్థులు బోనాల పండుగ వేడుక

**సూర్య, ఇల్లంతకుంట**




మండలంలోని కందికట్కూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లీ దండ్రులు కలిసి బోనాల పండుగను వేడుకను ఘనంగా మంగళవారం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి, శ్రావణమాసం చివరిదాకా జరుపుకుంటారన్నారు.వర్షాలు సంవృద్ధిగా కురిసి,పాడిపంటలతో రైతన్నల ఇంట్లో సిరులతో అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామదేవతలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల వరకు ఆయిల్ పామ్ దిగుబడి కొనసాగుతుంది

## - రైతులకు మంచి లాభధాయకమైన పంట ఆయిల్ పామ్ - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య గొల్లపల్లి**




30 సంవత్సరాల వరకు ఆయిల్ పామ్ దిగుబడి కొనసాగుతుందని, రైతులకు మంచి లాభధాయకమైన పంట ఆయిల్ పామ్ అని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ తోటల సాగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రైతు బుర్రవేణి తిరుపతి క్షేత్రంలో 6 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లా లో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్,గొల్లపల్లి మండల ఎమ్మార్వో వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రజాప్రతినిధులు, లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి బాలిక గురుకుల పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు, కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యా విధానం బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వంటగదిలో కూరగాయల పప్పు దినుసులు బియ్యం నూనె నాణ్యతగా ఉండేలా చూడాలి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ పరిశీలన తర్వాత వెనువెంటనే అక్కడి టీచింగ్ స్టాఫ్ అందరితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి బోధనలో గాని, పాఠశాల రెడి నెస్‌లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారందరికీ అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, గొల్లపల్లి మండల తహసిల్దార్ వరందన్ డిసిఓ & గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులపై ఆర్డీవోకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




కొడుకులు,కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌ను ఆశ్రయించింది. ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్‌కు మంగళవారం ఫిర్యాదు చేసింది. కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్నా తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టిన కొడుకులు జగన్,మహేష్,కోడళ్లు గంగ,గౌతమిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని,లేని తీరుకు జైలు శిక్ష, జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు కొడుకులు, కోడళ్లపై వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు ఆదేశించారు.ఆ వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి, ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, సత్యనారాయణ తదితరులున్నారు.

## పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు

**సూర్య కోరుట్ల టౌన్**



శ్రీ శివ మార్కండేయ కోటి నవ దుర్గ దేవాలయం కోరుట్లలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, కార్యదర్శి బండ్ల రవి, కార్యవర్గం, పద్మశాలి రాష్ట్ర, జిల్లా నాయ కులు, పుర ప్రముఖులు, వ్యాపారస్తులు, మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు."ఆషాడ బోనం అమ్మకు అత్యంత ప్రియం" కావున కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కం డేయ కోటి నవదుర్గ దేవాలయంలో భక్తులు తమ తమ బోనాలు ఎత్తుకొని



అమ్మకు సమర్పించుకున్నారు. పోతురాజులు వివిధ కళాకారుల ప్రదర్శనలు చూపారులను ఆకట్టుకున్నాయి.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఆరిసే గంగ నరసయ్య (59) SC మాల, గత మూడు సంవత్సరాల క్రితం సెల్ఫ్ యాక్సిడెంట్లో తలకి తగిలిన గాయం వల్ల,గత కొద్ది రోజులుగా మతిమరుపుతో బాధ పడుతున్నాడు.అదే బాధతో సోమవారం రాత్రి సుమారు పది గంటలకి మోనో కార్పస్ అనే గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా,చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో కోరుట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు.మృతుని కొడుకు అరిసె రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.మృతుడికి ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు, గడువులో దశలవారీగా నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిరుపేదల కోసం ప్రభుత్వం సొంత స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. సకాలంలో ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వ అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, శానిటైజేషన్ చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పులి మధుసూదన్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తహసిల్దార్ రవీందర్, ఎంపీ ఓ మహేందర్, ఆర్ ఐ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరగల శ్రీనివాస్, విజయ భాస్కర్, కడారి తిరుపతి, చెట్ల కిషన్, శ్యాంసుందర్ రెడ్డి, కుంటాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం తండాలో శీత్ల భవాని వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని మేడారం తండా గ్రామంలో మంగళవారం గిరిజనులు శీత్ల భవాని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజనులు అటవీ ప్రాంతంలోని ఆలయానికి చేరుకుని వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు సంవృద్ధిగా పండాలని మోక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడిఈ జవహర్ లాల్ నాయక్, మాజీ సర్పంచ్ అరుణ్ నాయక్, మాజీ జడ్పిటిసి భూక్య సరళ సురేందర్ నాయక్, దశరథ్ నాయక్, మాజీ ఎంపిటిసి భూక్య లావణ్య గంగాధర్ నాయక్, పరుశురాం, పురుషోత్తం నాయక్, ప్రభాకర్, గంగాధర్, ప్రకాష్, కాశీరాం, గద్దర్ సురేందర్ నాయక్, దివ్య, సుజాత, బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన న్యాయవాది రామకృష్ణ రావును మంగళవారం జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ వాకర్ అసోసియేషన్ పక్షాన సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. విద్యానగర్ వివేకానంద కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తన్నీరు పరంధాంను మంగళవారం ఎస్.కె.ఎన్.ఆర్ వాకర్స్ అసోసియేషన్ పక్షాన సన్మానించారు.

## సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్ర స్థల పరిశీలన

**సూర్య పెగడపల్లి**

మండలంలోని నందగిరి గ్రామంలోని మహిళా గ్రామ ఐక్య సంఘాలకు సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మంజూరు కాగా, మంగళవారం సెర్ప్ డిఆర్డిఓ సునీత, జున్న సోలార్ ఏజెన్సీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి స్థల పరిశీలన చేశారు. నాలుగు ఎకరాల స్థలంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని డిఆర్డిఓ తెలిపారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పెగడపల్లి సెర్ప్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం డి సమత, నారాయణ, శ్రీనివాస్ చక్రవర్తి, సీసీలు రవికుమార్ శశి కుమార్, సంఘాల సభ్యులు అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో రూ.3.50 కోట్లతో అభివృద్ధి పనులు**
**- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇక్కడి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గల డివైడర్ లో స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని కోరారు. సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో 8.05 కిలో మీటర్ల పరిధిలో రామగుండం నగర సుందరీకరణ కొరకు డివైడర్స్ వెంట 8 నుండి 10 సంవత్సరాల వయస్సు గల 19 వేల మొక్కలను రూ.79 లక్షల వ్యయంతో ఖరీదు చేయడం జరిగిందని, వాటిని నాటడంతో పాటు సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ మొక్కలు అన్ని కాలాల్లో పూలు పూస్తూ ప్రజలకు ఆహ్లాదం



అందిస్తాయని తెలిపారు. ఈ మొక్కలను రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్ వెంట భారీ క్రేన్ సహాయంతో నాటడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగముగా రామగుండం మున్సిపల్ కార్యాలయం నుండి ఫైవింక్లయిన్ చౌరస్తా వరకు, శ్రీనగర్ కాలనీ రాజీవ్ రహదారి నుండి గంగానగర్ వరకు నగర సుందరీకరణ కొరకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా 4 లక్షల మొక్కలను నాటలనే లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. మొక్కలు నాటడం వలన అధిక ఉష్ణోగ్రతలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని తెలిపారు. అనంతరం పట్టణ శివారులోని గోదావరినది పరీవాహక ప్రాంతంలో ఉన్న సమ్మక్క-సారలమ్మ జాతర జరుగు ప్రాంతంలో కొలువైయున్న అమ్మవార్లను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దర్శించుకున్నారు. రెండేళ్ళకొకసారి జరగబోయే జాతర ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సుమారు రూ.3.50 కోట్ల సింగరేణి నిధులతో గోదావరి పుష్కర ఘాట్స్, సుందరమైన పార్క్, స్మృతి వనం, స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు. సింగరేణి సంస్థ సహాకారముతో భక్తుల సౌక ర్యార్థం త్రాగునీటి సౌకర్యం, అమ్మ వార్ల దర్శనానికి వెళ్ళు భక్తులకు కోసం విద్యుత్తు సౌకర్యం, స్నాన గట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణం ఎత్తు పెంచి లైటింగ్ తదితర ఏర్పాట్ల చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అలుపెరగని నాయకుడు సారయ్య గౌడ్

**- పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజా సమస్యల కోసం నిరంతరం సేవ చేస్తున్న అలుపెరగని నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి లు అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్ ల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గోపగోని సారయ్య గౌడ్, ఎండి మునీర్‌లు కేకు కట్ చేసి సీటు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గజమాలతో, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సారయ్య గౌడ్ గత 30 ఏళ్లుగా శ్రీరాం





పూర్ మండల ప్రజానీకానికి ఎనలేని సేవలు చేస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు.సారయ్య గౌడ్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసిగా విజయదుందిమి మోగించాలని ఆ విధంగా భగవంతుని ఆశీర్వాదం సారయ్య గౌడ్ పై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు, విజయ రమణారావు ఆశీర్వాదం ఉన్నన్ని రోజులు 24 గంటలు ప్రజల కోసం పనిచేస్తానని ఇంత గొప్పగా నా జన్మదిన వేడుకలను నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన గత 18 నెలల కాలంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశానుసారము మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచానని 30 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో శ్రీరాంపూర్ మండల ప్రజలు గుండెలకు అద్దుకొని చూసుకున్నందుకు మండల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు మాకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు మాదాసి సతీష్, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, పోచాల సదానందం గౌడ్, అటికం శంకర్ గౌడ్, రావి సదానందం, మొగిలి సదానందం, పోట్యాల మొండయ్య, ఓరుగంటి కొమురయ్య గౌడ్, అరెల్లి రమేష్, దాసరి నరేందర్, జిన్నా రామచంద్రారెడ్డి, సునీల్ రావు, ఎనగంటి రవీందర్, శ్రావణ్ కుమార్, తాండ్ర సురేష్, ముస్కు శ్రీనివాస్, ఆవుల తిరుపతి, రానవేన రవీందర్, మోహన్, మల్లేష్, శ్రీకాంత్, హరీష్, సురేష్ పాల్గొన్నారు.

## సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ద్వారా ఎస్సారెస్పీ కాల్వలకు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వర్షాలు లేక, హుస్సేమియా వాగు ఎండిపోయి ఎడారిగా మారిందని, రైతులు వరి నాటకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పంట పొలాలకు సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ



ఎంపీటీసీలు, నాయకులు బండ రవీందర్ రెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, జెట్టి దేవన్న, బైరం రమేష్, పుప్పాల నాగార్జున రావు, నిదానపురం దేవయ్య, ఎండి ఇబ్రహీం,సుధాటి కరుణాకర్ రావు, ఓద్నాల శ్రీనివాస్, సదానందం,గొడుగు మల్లయ్య, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూలై 16న పెద్దపల్లి జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ మంగళవారం తెలిపారు. ముర్మురు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ఇంటెక్ వాల్, పంప్ హౌస్‌లో గల మిషన్ భగీరథకు సంబంధించిన 1072 హెచ్.పి పంపుల నిర్వహణ, బటర్ ఫ్లై వాల్వ్ యొక్క మరమ్మత్తు నిమిత్తం జూలై 16 ఉదయం 8 గంటల నుంచి జూలై 17 ఉదయం 8 గంటల వరకు పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రామీణ ఆవాస ప్రాంతాలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పేర్కొన్నారు.

## రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ఆత్మహత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు బూర్ల కొమురయ్య మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. లద్నాపూర్ భూనిర్వాసిత గ్రామమైన రత్నాపూర్ కొత్తకుంట ప్రాంతంలోని తన సొంత భూమిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవ అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**




పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ జీవితంలో ఏ రంగంలో రాణించాలనుకున్నా ఆయా రంగాలకు సంబంధించిన నైపుణ్యాలను అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఎన్సిసి అధికారి తెలుగు విభాగాధిపతి లెఫ్టినెంట్ కంజర్ల శ్రీలత మాట్లాడుతూ మన జీవితం సాఫీగా సాగాలన్నా, ఏ రంగంలో ముందుకు దూసుకెళ్లాలన్నా ఆయా సామర్థ్యాలను పెంపొందించుకోవడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డాక్టర్ ఎ సతీష్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.పురుషోత్తం,అధ్యాపకులు డాక్టర్ ఏ నారాయణ,డాక్టర్ సిహెచ్ మారుతి, డాక్టర్ సిహెచ్ తిరుపతి, బి.మురళి, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేశారు.

## ఎస్ఐని సన్మానించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ నెల 16వ తేదీన జరిగే పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, ముఖ్య సలహాదారు ఎద్దు కుమార్, అధ్యక్షుడు నూనె రామ చందర్, ఉపాధ్యక్షులు చిట్టి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బట్ట రాములు, కోశాధికారి మత్తమారి రవి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొప్పుల రంగారావు (90) మంగళవారం హైదరాబాద్‌లో మృతి చెందాడు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన రంగారావు సార్ ఆ కాలంలోనే మంచి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నారు. ఈయన మృతి పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సంతాపం వెలబుచ్చారు.

# ప్రజా పాలన కాదు... కక్ష సాధింపు పాలన...

## - పరిహారం ఇవ్వకుండా కూల్చి వేతలు బాధాకరం
## - బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు
## - కూల్చివేతలను పరిశీలించిన చల్మెడ

**సూర్య, వేములవాడ**

వేములవాడలో కూల్చివేతలను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని ప్రజలను వేధిస్తే.. కర్ర కాల్చి వాత తప్పనిసరిగా పెడతారన్నారు. వేములవాడలో ఇది ముమ్మాటికి నిజం అనడానికి వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణలో వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం అన్నారు. విస్తరణలో కోల్పోతున్న నిర్వాసితులు సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వద్దకు వెళ్లి తమకు సమయం ఇవ్వాలని కోరిన ఒకరోజు కూడా గడువు ఇవ్వలేదని పేర్కొన్నారు. పరిహారం ఇవ్వకుండా.. కనీస సమయం ఇవ్వకుండా ఆగమేగాల మీద గత నెల 16వ తేదీన ప్రధాన రహదారిలో కొన్ని దుకాణాలు, నివాసాలను అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే అన్నారు. గంట సమయం కూడా ఇవ్వని అధికారులు నెల రోజులు కావస్తున్న ఎందుకు తట్టెడు మట్టి ఎత్తడం లేదన్నారు. కనీసం ఇక్కడ ప్రజలు ఉన్నారు అన్న విషయం స్థానిక ఎమ్మెల్యే కూడా మర్చిపోయాడా అని ప్రశ్నించారు. రహదారికి ఇరువైపులా మట్టి దెబ్బలు, శిథిలాలు కుటుంబాలను కలిచి వేస్తున్నాయని పేర్కొన్నారు. నడవడానికి కూడా వీలు లేకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు పరిపాలన చేస్తున్నారనే దానికి ఇది నిదర్శనం అన్నారు. శిథిలాలకు అవతల వైపు ఉన్న ప్రజలు, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్న తీరు బాధాకరం అన్నారు. వేములవాడ మూలవాగు పై రెండవ వంతెన నిర్మాణంలో భాగంగా ఇరువైపులా భూసేకరణ చేసిన అధికారులు దాదాపు 30 మంది నిర్వాసితులుగా గుర్తించారని అన్నారు. అభివృద్ధి పనులు జరగాల్సిందే అని, కానీ ఇక్కడ కూడా నిర్వాసితులుగా మారుతున్న వారికి కనీస పరిహారం ఇవ్వకుండా, వారికి సమయం ఇవ్వకుండా అర్ధరాత్రి జెసిబిలను తీసుకువచ్చి కూల్చివేస్తామని చెప్పడం ప్రజాస్వామ్యంలో ఉన్నామా రాజరిక పరిపాలనలో ఉన్నామా అని ప్రశ్నిస్తున్నానన్నారు. అర్ధరాత్రి జెసిబిలను తీసుకువచ్చి ఇప్పటికి ఇప్పుడు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం, కక్ష సాధింపు చర్య కాదా అని నిలదీశారు. నోటీసులు ఇవ్వకుండా, పరిహారం ఇవ్వకుండా, అధికారం ఉంది కదా అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రతిపక్షంగా తప్పనిసరిగా నిలబడి అడుగుతామన్నారు. బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారని, పరిహారము మాకు సరిపోతలేదని చెప్పినా వినకుండా నోటీసులు ఇండ్లకు చెక్కిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తిప్పాపూర్ లో కొందరికి గజానికి 8500 పరిహారం ఇస్తామని నోటీసులు మీ అధికారులు ఇచ్చారని, వేములవాడ పట్టణ రహదారి, రాజన్న ఆలయ విస్తరణ పేరుతో ఏళ్ల తరబడిగా జీవనోపాధి పొందుతున్న వారిపై విధ్వంసం చేస్తున్నట్టుగా తెలుస్తోందని, దీనికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నారు మీరు చెయ్యని పనులు మేము చేస్తున్నామని, కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పదేపదే చెబుతున్నారని తెలిపారు. నిజమే పదేళ్ల అధికారంలో మీలాగా కక్షపూరిత పరిపాలన ఏనాడు చేయలేదని, ప్రజలు కూడా గమనిస్తున్నారన్నారు. మూలవాగు రెండో వంతెన నిర్మాణం కొబ్బరికాయలు కొట్టి నెలలు గడుస్తోందని, పనికి ముందుకు పోవడం లేదని, ఇంకా జరగాల్సిన పని ఉందన్నారు. అయినప్పటికీ ఆగమేఘాల మీద ఈ కూల్చివేతలు ఎందుకో వారికే తెలియాలని



తెలిపారు. ఒకరోజు గుడి మూసేస్తామని చెబుతారని, మరో రోజు మాకు తెలియదని అంటారన్నారు. రాత్రికి రాత్రే పోలీసులు అధికారులు జెసిబిలతో ప్రజల మీదికి వస్తుంటే కనీసం ఇది కూడా ఎమ్మెల్యేకి తెలుస్తుందా అని, తెలియకుండా జరుగుతుందా ప్రశ్నించారు. ఆయనే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో కోల్పోతున్న వారికి భారీ భవనం కడుతున్నామని ప్రభుత్వం కోర్టుకు అధికారికంగా నివేదిక రూపంలో వివరణ ఇచ్చిందని, మరి ఈ భవనం కడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే ఎందుకు నిర్వాసితులకు ఇప్పటివరకు చెప్పలేదన్నారు. ఇది కూడా కడుతున్నారా, లేదా నాకు తెలియదని అంటాడా..ఇక రాజన్నకే తెలవాలన్నారు. 90 శాతం కోల్పోయిన వారికి ఇస్తామని చెబుతుండగా, అసలు నిర్వాసితులే లేరని చెప్పిన అధికారులు, ఎలా నిర్వాసితులు గుర్తిస్తారని అడుగుతున్నానన్నారు. వేములవాడలో అభివృద్ధి మాత్రం దేవుడెరుగని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన తీరు ప్రజాపాలనల కాకుండా కక్షసాధింపు పాలన కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో రెండో వంతెన నిర్మాణం కోసం సేకరిస్తున్న కూల్చివేతల్లో ప్రభుత్వ పనితీరు చూస్తుంటే ముమ్మాటికి కక్ష సాధింపు చర్యగానే ఉందని స్పష్టం చేశారు. కచ్చితంగా నిర్వాసితుల పక్షాన... బాధితుల పక్షాన... ప్రతిపక్షంగా మేము అడుగుతున్నామనీ, కక్ష సాధింపు చర్యలు కాకుండా ప్రజాపాలన చేయాలని, ప్రజలు మిమ్మల్ని క్షమించరన్నారు.



## రక్తదానం చేసిన ఎమ్మార్పీఎస్ నేత సతీష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అత్యవసర సమయంలో రక్తదానం చేస్తే మరో ప్రాణాన్ని కాపాడినట్లే అని ఎమ్మార్పీఎస్ నేత, జర్నలిస్ట్ నక్క సతీష్ అన్నారు. భీమారం మండల పరిధిలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళ రక్తస్రావంతో మాతా శిశు ఆస్పత్రిలో బాధపడుతుందని వారి బంధువులు అత్యవసరంగా రక్తం కావాలని సతీష్ కు తెలుపగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మరణం ఎప్పుడు ఎలా వస్తుందో ఎవరికి తెలియదని బ్రతికుండగా మనం రక్తదానం చేస్తే పరోక్షంగా ఒక ప్రాణాన్ని కాపాడినట్లే అని అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లె అనిల్, వడ్లూరి హరీష్, ల్యాబ్ టెక్నీషియన్ గిరిధర్, మహిళా కుటుంబ సభ్యులు ఉన్నారు.


## ఉచిత కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్-1,గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఆర్ఆర్ బీ, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్ మెంట్ల పరీక్షలకు ఉచిత కోచింగ్ ప్రోగాం వచ్చే నెల 25 నుంచి ప్రారంభించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మంతెన రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 150 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కోచింగ్‌లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1000 స్టైఫండ్ అందచేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా (జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్) నిరుద్యోగ అభ్యర్థులు వెబ్ సైట్ www.tgbc-studycircle.cgg.gov.inలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 11 వరకు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. డిగ్రీ పరీక్షలో అత్యధిక శాతం మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 0878-2268686ను సంప్రదించాలన్నారు.

## 16 సహకార సంఘాలకు ఎఫ్ పి వో నిధుల విడుదల

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాలోని పదహారు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలకు ఎఫ్‌పిఓలకు సంబంధించి మొదటి విడత నిధులను మంగళవారం నాడు అందజేశారు. హైదరాబాద్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జగిత్యాల జిల్లాకు సంబంధించి చెక్ ను జైన సొసైటీ చైర్మన్ సొల్లు నరేష్ కు అందజేశారు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లో పదహారు సహకార సంఘాల ను ఎఫ్ పి వో లు గా ఎంపిక చేసారు. ఇందుకు సంబంధించి మొదటి విడత నిధులను మంగళ వారం విడుదల చేశారు. ఈ నిధులతో ఆయా సంఘాల లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. జిల్లాలో జగిత్యాల, రాయికల్, మల్యాల, కొడిమ్యాల, నంచర్ల, గొల్లపల్లి, వెల్గటూరు, జైన, ధర్మపురి, మలాపూర్, మెట్పల్లి, భూషణ్ రావు పేట, బీర్పూర్, సారంగాపూర్, పైడిమడుగు, ఇబ్రహీం పట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఎఫ్‌పివోలుగా ఎంపిక చేశారు.

## కరీంనగర్ రీజియన్ డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్ శిక్షణ

**సూర్య కరీంనగర్**



రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కరీంనగర్ బస్ స్టేషన్‌లో సురక్షిత డ్రైవింగ్‌పై డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. 11 డిపోలకు చెందిన 51 మంది డ్రైవర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.రీజనల్ మేనేజర్ బి. రాజు, డీఆర్ఎమ్ భూపతిరెడ్డి, డిపో మేనేజర్ మామిడాల శ్రీనివాస్‌లు శిక్షణ ఇచ్చారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైవింగ్ సమయంలో పూర్తిస్థాయి ఏకాగ్రత అవసరమని బి. రాజు సూచించారు. సేఫ్టీ వార్డెన్లు గోపాల్ (మంథని), కొమురయ్య (హుస్నాబాద్) పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత మోతె బిందు శస్త్ర చికిత్స శిబిరం

**సూర్య కోరుట్ల టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం స్థానిక పద్మశాలి భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరంలో మొత్తం 224 మంది వ్యక్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు.వారిలో 54 మంది మోతె బిందు (Cataract) సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన బస్ ద్వారా తీసుకువెళ్లడం జరిగింది ప్రతీ ఒక్కరికి సుమారు 20,000 విలువ చేసే IOL (Intraocular Lens) సర్జరీలు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల తరపున పూర్తిగా ఉచితంగా చేయించబడతాయి.శస్త్ర చికిత్స అనంతరం వీరిని జూలై 17 ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురా నున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్,Ln గుంటుక చంద్ర ప్రకాష్ (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్)గుంటుక సురేష్ బాబు(రీజియన్ చైర్మన్) PRCలు ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్,ఉషాకిరణ్,పోతని ప్రవీణ్, PZC మంచాల జగన్,కూందారపు మహేందర్, నరేందర్,గుణాకర్ రెడ్డి, పడాల నారాయణ గౌడ్,వనపర్తి చంద్రం, గుంటుక మహేష్,గాజంగి నాగ భూషణం,మండలోజు రవీందర్, వేంకట్రాములు, కేజి క్రిష్ణ,రాజేంద్రప్రసాద్, కల్లెం గంగా రెడ్డి,బెజ్జంకి శ్రీనివాస్ రావు, రాజశేఖర్,పుప్పాల ప్రభాకర్, భూంరెడ్డి, డాక్టర్ కట్కం జగదీశ్వర్‌లు పాల్గొన్నారు.వారికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం అవసరమైన వైద్య సేవలను చేరవెయ్యడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిరంతరంగా కృషి చేస్తోందని అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్(సౌర విద్యుత్ తయారీ) యూనిట్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి కంపెనీ ప్రతినిధి స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించడం జరిగింది.ఇట్టి యూనిట్ కోసం రెవెన్యూ శాఖ వారు ఇచ్చిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి త్వరలోనే ఇట్టి యూనిట్ పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఇట్టి యూనిట్ ని పర్యవేక్షి స్తున్న జిల్లా ఐకేపీ నాన్ ఫామ్ డి.పి.యం. నారాయణ మాట్లాడుతూ జిల్లా లో ప్రస్తుతం పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో, జగిత్యాల రూరల్ మండలంలో తాటిపల్లి గ్రామంలో సౌర విద్యుత్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా మండలాల్లో రెవెన్యూ శాఖ వారు అప్పజెప్పిన ప్రభుత్వ స్థలంలో ఇట్టి యూనిట్లని రెడ్ కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు జున్న కంపెనీ రాష్ట్ర ప్రతినిధి రావడం జరిగిందని త్వరలోనే ఈ రెండు మండలాల్లో ప్లాంట్లు ఏర్పాటు పనులు ప్రారంభించడం జరుగుతుందని, ఒక్కో ప్లాంట్ దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఉంటుందని అన్నారు. వారితో జిల్లా ఎపియం కోల. శ్రీనివాస చక్రవర్తి, మండల ఎపియం వోడెల గంగాధర్, సి. సి. పోడేటి గంగారాం, అభ్యుదయ చైతన్య గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షురాళ్లు ఐక్కశెట్టి నర్సమ్మ, వద్లూరి లక్ష్మి, వి.ఓ.ఏ లు,బోలిశెట్టి సురేష్, మెట్టు హారిక, సమాఖ్య సభ్యులు మ్యాకల రాధ, బూర్గుల సునీత ఉన్నారు.

# చేప పిల్లల ఉత్పత్తిపై జీవశాస్త్ర విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను, ఉత్పత్తి దశలను జీవశాస్త్రం చదివే విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మత్స్య శాఖ ఆధ్వర్యంలో మానేరు జలాశయం సమీపంలో నిర్వహిస్తున్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఇక్కడ తల్లి చేపల నుండి పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. తల్లి చాప నుండి గ్రుడ్ల ఉత్పత్తి మొదలుకొని వాటిని రైతులకు అందజేసే వరకు వివిధ విధానాలు, ప్రక్రియల గురించి మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జీవశాస్త్రం చదువుతున్న విద్యార్థులకు చేప చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎవరైనా పి.ఎం.ఎం.ఎస్.ఎస్.వై పథకం ద్వారా చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. మత్స్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరాన్ని శిక్షణకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత

**- వృద్ధాశ్రమం, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య-సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలో పర్యటించిన కలెక్టర్ నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్‌లోని వృద్ధాశ్రమం, మెంటలీ డిజేబుల్ హోమ్, చిల్డ్రన్ హోమ్ పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేసి 2



నెలల్లో భవనాలను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వృద్ధులకు పిల్లలకు అనుకూలంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పనులను సైతం 2 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద సుల్తానాబాద్ మున్సిపాలిటీకు కేటాయించిన లక్ష్యం మేరకు గుంతల తవ్వకం పనులు పూర్తి చేసి నాటికి మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట సుల్తానాబాద్ జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ ఆర్ & బీ భావ్ సింగ్, ఈఈ పంచాయతీరాజ్ గిరిష్ బాబు,మున్సిపల్ కమిషనర్ రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్య తరగతులు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇప్పిస్తూ భవిష్యత్తులో వారు విభిన్న రంగాల్లో రాణించేలా చూస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు.ఇక్కడ బధిర విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బధిర విద్యార్థులు సైతం విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇందుకోసం ప్రస్తుతం ముగ్గురు ఒకేషనల్ టీచర్లను కేటాయించామని



తెలిపారు. విద్యార్థులతో ముందుగా పిల్లో కవర్, బ్యాగ్ వంటి సులువైన వస్తువులను కుట్టించడం నేర్పించాలని అన్నారు. ఈ రకమైన శిక్షణల వల్ల వారు భవిష్యత్తులో విభిన్న రంగాల్లో స్థిరపడతారని, మార్కెటింగ్‌పై కూడా అవగాహన వస్తుందని తెలిపారు. బధిర విద్యార్థులతో సంభాషించే విధంగా 100 మందికి సైన్ లాంగ్వేజిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. టీచర్లు, ఇన్స్ట్రక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ఈ లాంగ్వేజీ పై తొలుత శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను సందర్శించి వారి నోట్ పుస్తకాలను, చేతి రాతను పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణలో మంచి పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇక్కడి సైన్స్ ప్రయోగశాలను ఆధునికంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఒకేషనల్ కోర్సుల కోసం అవసరమైన వస్తువులు సమకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కమల ఉన్నారు.

## మహా ధర్నాకు తరలి వెళ్లిన బిసి నాయకులు

**సూర్య, హుజురాబాద్**

హైదరాబాద్‌లో బిసి ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే బిసిల మహా ధర్నాకు మంగళవారం హుజురాబాద్ పట్టణం నుండి బిసి నాయకులు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిసి నాయకులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం బిసి లను మభ్య పెట్టడానికి 42 శాతం రిజర్వేషన్ల పై ఆర్డినెన్స్ విడుదల చేస్తానని చెబుతుందని అన్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా బిసి రిజర్వేషన్ల పై ప్రభుత్వం ముందుకు పోతేనే సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వాలు బిసిలను కేవలం ఓటు బ్యాంకులుగా వాడుకుంటున్నాయని, ఎన్నికల సమయంలో మాత్రమే బిసిలకు అది చేస్తాం... ఇది చేస్తాం... అంటూ మభ్య పెడతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే 42 శాతం ఆర్డినెన్స్ తీసుకొని వస్తానని చెబుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బిసిలపై ప్రేమ ఉంటే కోర్టుల ముందు నిలిచే విధంగా చట్టాలను




చేయాలని, రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చినప్పుడే రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అన్నారు. బిసిలను మభ్య పెట్టాలని ప్రభుత్వం చూస్తుంటే బిసిలు చూస్తూ ఊరుకోరని, ఉద్యమాలకు దిగుతారని అన్నారు. కేవలం ఎన్నికల కోసం ఆర్డినెన్స్ తేరాదని అన్నారు. ధర్నాకు తరలి వెళ్లిన వారిలో మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మక్కపల్లి కుమారస్వామి, పంజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన నూతన గురుద్వారా కమిటీ సభ్యులు

**సూర్య కరీంనగర్**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మంగళవారం రోజున కరీంనగర్ గురుద్వారా నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురుద్వార నూతన అధ్యక్షులుగా నియమితులైన సర్దార్ హర్మిందర్ సింగ్, జనరల్ సెక్రెటరీ సర్దార్ యస్పాల్ సింగ్‌లకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. గురుద్వారా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సిక్కు కమ్యూనిటీ, గురుద్వారా సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. సాధ్యమైనంతవరకు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బల్బీర్ సింగ్, నాయకులు సర్దార్ రవీందర్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్ ఏసీపీ కౌన్సిలింగ్

**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్‌లను రోడ్డు మధ్య నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని పేర్కొంటూ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి అంబులెన్స్ డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రైవర్లను రోడ్డు పక్కన మాత్రమే ఆగాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అంబులెన్స్‌లపై స్పెషల్ డ్రైవ్‌లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, వైద్య సామాగ్రి తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు కరీం, రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల దాడి

**- 11 ట్రాక్టర్లు, 11 మంది అరెస్ట్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న 11 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని, డ్రైవర్లు సహా 11 మందిని కోర్టుకు హాజరుపరిచారు.ఈ దాడిని ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ నరేష్ నేతృత్వంలో మొగ్దంపూర్, చేగూర్తి, లింగాపూర్ గ్రామ శివారుల్లో నిర్వహించారు.గొల్లపల్లి, చేగూర్తి, లింగాపూర్, బొమ్మకల్ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు అక్రమ రవాణాలో పాల్పడ్డట్లు గుర్తించారు. ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.



## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి భీమ్ రావు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం డిసిపి భీమ్ రావు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ ఇన్స్పెక్షన్‌లో భాగంగా డిసిపి పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ ప్రాపర్టీ, పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలను పరిశీలించి రాబోయే ఎలక్షన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.ఈ ఇన్స్పెక్షన్‌లో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆవుల తిరుపతి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## డీవైఎస్ఓను కలిసిన జిల్లా జూడో సంఘం బాధ్యులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా క్రీడా, యువజనల శాఖ అధికారి శ్రీనివాస్‌ని మంగళవారం అంబేద్కర్ స్టేడియంలోని కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా జూడో సంఘం కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో జూడో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. డీవైఎస్ఓను కలిసిన వారిలో జిల్లా జూడో సంఘం, ప్రధాన కార్యదర్శి, దామోదర్, కోశాధికారి మన్నాన్, ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్ వాసు, సంయుక్త కార్యదర్శి రవీంద్ర చారి, ఆర్గనైజర్ ఎన్. శ్రీకాంత్‌లు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా

# లబ్ధిదారులను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య గొల్లపల్లి**

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారం భించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధన లకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. గొల్లపల్లి మండలం గుంజపడు, పెగడపల్లి మండలం నంచర్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేక పోయిన లబ్ధిదారు లను కలిసి, వారికి



ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపా లని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, హౌసింగ్ డి ఈ. భాస్కర్, ఎంపీడీవో లు తహసిల్దార్లు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాలున్న పిల్లలనూ దత్తతకు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- దత్తత కోరిన యూఎస్ఏ దంపతులతో ముఖాముఖి**

**సూర్య కరీంనగర్**

విదేశాల నుండి సైతం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని, ఇక్కడి వారు సైతం ఈ పిల్లలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి దంపతులు ఐదేళ్ల లోపు చిన్నారిని దత్తత తీసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. దత్తత ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తు చేసుకున్న వారితో మంగళవారం వెబినార్ లో ముఖాముఖి నిర్వహించారు. వారి కుటుంబ నేపథ్యం, వృత్తి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలసదనం నుండి యూఎస్ఏ దంపతులకు దత్తత ఇవ్వనున్న ప్రత్యేక అవసరాలు ఉన్న ఐదేళ్ల చిన్నారిని చూపించారు. ఈ దత్తతకు సంబంధించి జిల్లా కలెక్టర్ తన నివేదికను తదుపరి దత్తత ప్రక్రియ కోసం దౌత్య కార్యాలయానికి పంపనున్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్, హైదరాబాద్, తమిళనాడుకు చెందిన దంపతులు కరీంనగర్ శిశు గృహ నుండి పిల్లలను గతంలో దత్తత తీసుకున్నారు. ఈ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మంగళవారం దత్తత ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ దుర్గన పర్వీన్, పి.ఓ ఎన్ ఐ సి తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ సింగరేణి రిటైర్డ్ కార్మికుని మృతి

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీకి చెందిన చిట్యాల కొమురయ్య చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందాడు. ఈనెల 9వ తేదీన కల్వచర్ల గ్రామ ప్రధాన రహదారిలో ఆర్ అండ్ బి రోడ్డు దాటుతుండగా కారు వేగంగా వచ్చి నడిచి వెళుతున్న కొమురయ్యను ఢీ కొట్టింది. గత వారం రోజులుగా కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈయన సెంటినరీ కాలనీలో సివిల్ డిపార్ట్మెంట్ లో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ గత ఏడు సంవత్సరాల క్రితం రిటైర్డ్ అయ్యాడు. ఈయన అంత్యక్రియలు సెంటినరీ కాలనీ జరిగాయి.

## నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - కోర్టు కేసుల్లో స్పష్టమైన కౌంటర్ సకాలంలో దాఖలు చేయాలి**

**- ఏఐ టూల్స్ వినియోగం ద్వారా మరింత మెరుగ్గా విధుల నిర్వహణ**

**- కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజాదర్బార్ దరఖాస్తుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో అధికారులు నిబంధనల ప్రకారం విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హై కోర్టు కేసులు, ఆర్.టి.ఐ. దరఖాస్తులు, ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ్ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులను సరిగ్గా ఫాలో కాకపోవడం వల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నాయని, ప్రతి శాఖ తమ పరిధిలో కోర్టు కేసులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయా లని, సరైన కౌంటర్ సకాలంలో ఫైల్ చేయాలని, మన దగ్గరి నుంచి కేసు సంబంధించిన డాక్యుమెంట్స్ ఫైల్ చేయాలని అన్నారు.సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులకు నిబంధనల ప్రకారం సమాధానం సకా లంలో పంపాలని, ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ ఉండవద్దని అన్నారు. దిశ సమావేశం సంబంధించిన మీటింగ్ పై తీసుకున్న చర్యలు రిపోర్ట్ రేపటి వరకు డి.ఆర్.డి.ఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రోటోకాల్ సంబంధించి చెక్ లిస్ట్ ప్రతి శాఖ పంపాలని అన్నారు. ప్రతి నెలా జిల్లా అధికారులు తమ టూర్ డైరీ వివరాలు, ఓవరాల్ యాక్టివిటీ కలెక్ట్రేట్ హెచ్ విభాగానికి సమర్పించాలని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో శాఖపరమైన లక్ష్యాలు, వాటి సాధనకు తయారు చేసుకున్న ప్రణాళికలు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్ పద్ధ తులలో సిబ్బంది నియామకం సంబంధించి ప్రతి అంశాన్ని కలెక్టరేట్ దృష్టికి తప్పనిసరిగా తీసుకొని రావా లని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సజావుగా నియా మకం జరిగేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎక్కడా కూడా అవినీతి ఆస్కారం లేకు ండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్థవ ంతంగా నిర్వహించాలని అన్నారు. చాట్ జి.పి.టి, నోట్ బుక్ ఎల్ ఎం వంటి టూల్స్ ఉపయో గం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చు ని, దీని పై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమా వేశంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## కేంద్రం ఎరువుల శాఖ కార్యదర్శిని కలిసిన

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**- రైతుల ప్రయోజనాల కోసం అవసరమైతే పార్లమెంట్ లో ఆందోళన చేస్తా**

**-ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ లోని రైతులు ఎరువులు అందుబాటులో లేక పడుతున్న ఇబ్బందులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రా దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో తెలంగాణ రైతుల పరిస్థితిని ఆయనకు వివరించారు. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ అనుకున్న స్థాయిలో ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోవడం ద్వారా తమ రాష్ట్రంలోని రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు. యూరియా, డీఏపీ వంటి ముఖ్య ఎరువుల కొరత వల్ల సీజనల్ పంటల ఉత్పత్తిపై తీవ్రమైన ప్రభావం పడుతుందని విషయాన్ని రజత్ కుమార్ మిశ్రా కు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక కోటా కేటాయింపు, లాజిస్టిక్స్ సమస్యలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్ సిఎల్ ప్లాంటు సామర్థ్యాన్ని పెంచి, ప్రైవేట్ ఎరువు విక్రయాన్ని నిరోధించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని రైతులు పడుతున్న ఇబ్బందులను రాజత్ కుమార్ మిశ్రా కు వివరించడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో జరిగిన లోటును ఈ సీజన్‌లో పూర్తిగా భర్తీ చేస్తామని, తెలంగాణకు మొత్తం 2.7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేస్తామన్న హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో ఉన్న రైతులకు అవసరమైన ఎరువులు దక్కకపోవడం అన్యాయమని, ఈ వ్యవహారంలో పాలసీ స్థాయిలో మార్పులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. తన పోరాటం ఒక్క పార్టీ కోసం కాదని, రైతు కోసం.. ఎరువుల కొరత వల్ల ఒక్క రైతు కూడా నష్టపోకూడదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైతే పార్లమెంట్ లో ఆందోళన చేసేందుకు వెనుకడేది లేదని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# సంజయ్ అన్న సైకిల్ - విద్యార్థుల కలల వెహికల్

## - చదువు బాటలో చక్రం తిప్పిన చైతన్య శిల్పి సంజయ్ కుమార్

**సూర్య దినపత్రికకు ప్రత్యేకం**

చదువు జీవితాన్ని మార్చే సాధనం.చదువుతో మొదలవ్వాల్సిన ఉదయం నడకతో మొదలయితే,అది ఉదయపు ఆకలిని మరిపిస్తుంది,పాటాలపై దృష్టిని చెడగొడుతుంది, శారీరకంగా అలసట పెంచుతుంది. చదివి ఏదైనా కావాలనుకున్న విద్యార్థికి ప్రతిరోజు గమ్యం చేరడమే సవాలుగా మారితే,ఆ విద్యార్థి కలలు ఆవిరై సమసిపోతాయి,మబ్బుల్లో కలిసిపోతాయి .బాధ,దుఃఖం,నిరాశ పాఠశాల గదుల కన్నా,ముందు ఉన్న దూరమనే భారత్వపు మౌనగదుల్లో నిలిచిపో తుంది.పల్లెల మధ్య బడులు దూరంగా ఉండటం కుటుంబాల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడం వల్ల విద్యార్థులు ప్రతిరోజు సాగించే నడక కేవలం ప్రయా ణం కాదు,అది ఓ పోరాటం,చదువుపై ఆరాటం,ఒ తపస్సు.ఈ నిశ్శబ్ద తపస్సును గమనించిన నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.వారు మాటల కన్నా ముందుగా సమస్యకు సమాధానంగా చదువుకై చక్రాలు తిప్పే కార్యక్రమాన్ని చేపట్టారు.20,000 వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు.సంజయ్ కుమార్ గారి సైకిళ్ళ పంపిణీ ఒక సగటు తల్లి గుండె నిబడతకు సమాధానం.ఓ తండ్రి నిట్టూర్పుకు ఉపశమనం.ఓ విద్యార్థి అడుగులకు వేగమైన మార్గం.ఓ సమాజ బాధకు బలమైన ప్రతిస్పందన.బాలికలకు గౌరవంగా బడికి వెళ్లే మార్గం.రైతుకుమారుడికి చదువుపై నిలిచే విశ్వాసం.నడక తలపెట్టి ఏడ్చే చిన్నారులకు అది కన్నీటి ఉపశమనం.విద్యార్థి విద్యభ్యాసానికి వేగం,విశ్వాసం,విజయం.

మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలంలో జెడ్ పి హెచ్ ఎస్ జంగపల్లి పాఠశాల ఊరికి మూడు కిలోమీటర్ల అవతల ఉండడం,సమీప గ్రామం మాదాపూర్ సైతం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటం,సిరిసిల్ల నియోజకవర్గంలో జడ్పిహెచ్ఎస్ కోనరావుపేట పాఠశాలకు సమీప శివంగాలపల్లి మూడు కిలోమీటర్లు,ఎగ్లాస్ పూర్ ఐదు కిలోమీటర్లదూరంలో ఉండటం,హుజురాబాద్ నియోజకవర్గం లోని జడ్పీహెచ్ఎస్ వీణవంక ఉన్నత పాఠశాల సమీప గ్రామాలైన లక్ష్మక్కపల్లి, రామకృ ష్ణాపూర్,రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, కల్వల, నర్సింగా పూర్,వల్భాపూర్,కనపర్తి గ్రామాలు మూడు నుండి ఐదు కిలోమీటర్ల దూరం ఉండడంతో విద్యార్థుల రాకపోకలు ఇబ్బందిగా మారటం,ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.ఇలా ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో అనేక పాఠశాలల విద్యార్థులు కాలినడకన కిలోమీటర్ల మేర నడిచి రావడం ఇబ్బందికర విషయమే. విద్యార్థుల కాలినడక ఇక్కట్లను తొలగించేందుకై సంజయ్ కుమార్ చేసిన చిరు ఆలోచనే సైకిళ్ల పంపిణీకి అంకురార్పణ చేసింది. పాఠశాలకు దూరంగా నివసించే విద్యార్థులు పదివేల అడుగుల ప్రయాణం ఒత్తిడి కాకపోవచ్చు,కానీ ఒక చిన్న సైకిల్ వారికి సమయం,శక్తి, సౌలభ్యం,సంబరం అందించగలవన్న సానుకూల దృక్పథం సైకిళ్ళ పంపిణీ వెనక దాగుంది.ఇవాళ పిల్లలు సైకిల్ తొక్కుతూ బడికి వెళ్లాలి రేపు ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుల ుగా ఎదగాలి అన్న సంజయ్ గారి మాటల వెనక భవిష్యత్ దూరదృష్టి దాగుంది.పదేళ్ల పసివాడి నవ్వులో ప్రపంచమంత మసివాడని నిష్కల్మష సంతోషం చూడాలన్న తాత్వికత దాగుంది. సంజయ్ కుమార్ పొలిటిషన్ అయినప్పటికీ తాను చేసిన పనిలో పాలి టిక్స్ లేదు,ఓ పరమార్థం ఉంది.విద్యార్థుల నడక ప్రయాణాన్ని చక్రాలపై ఎక్కించడం ద్వారా విద్యకు వేగం,సమయానికి విలువ, భవిష్యత్తుకు బాట ఇవ్వాలన్న సంకల్పం దాగుంది.సైకిల్ అనే పదం చక్రాలపై నడిచే ఒక వాహనమే కావచ్చు,కానీ సంజయ్ కుమార్ చేతిలో విద్యార్థుల పాలిట అదొక సుదర్శన చక్రం.

సంజయ్ కుమార్ చేసింది దానం కాదు,సమాజానికి చూపిన సరికొత్త దిశ.బహుమానం కాదు భరోసా,సహాయం కాదు సంకల్పం.వాహనం కాదు విజ్ఞానం పొందే మార్గం.ఓ నాయకుడి ప్రచారం కాదు పాఠశాలకు పోయే చిన్నారి ప్రయాణం.ఓ ప్రయత్నం కాదు సామాజిక ప్రేరణ.ఇచ్చినది చక్రాలు కాదు చదువుకి చైతన్య రథం.సైకిళ్ల పంపిణీ ఓ నాయకుడి సమర్థత,ఓ తండ్రి మనసు,ఓ తల్లి నిట్టూర్పు,ఓ గురువు ఆశ,ఓ స్నేహితుడి సమర్పణ.ఒక సామాజిక నిబద్ధత.చదువు వైపు ముందడుగు వేయించేందుకు చైతన్య ప్రేరణ.ఎవరికి వెనుకంజ కాదనే సమానత్వపు సందేశం.



విద్యాహక్కు అందరికీ అందాలన్నా,డ్రాపౌట్స్ తగ్గాలన్నా,హాజరు శాతం పెరగాలన్న,మార్గం దగ్గర చేయాలి.బడి ఉందంటే గది ఉండటం కాదు, అందుబాటులో ఉండే మార్గం.చదువు అందరికీ హక్కే అజయినా దారులు అందరికీ లేవు.గమ్యం అందరికీ ఒక్కటే అయినా అందరికీ చక్రాలు లేవు. చదువు కోవాలన్న ఆశ ఉంది సాధించాలనే ఆశయం ఉంది కానీ మార్గమే దూరంగా ఉంది. అందుకే పాఠశాలలు దూరంగా ఉన్నప్పుడు విద్యార్థుల ఆశలకు దగ్గరగా ఉండే సంజయ్ కుమార్ లాంటి నాయకులు అవస రం.సైకిళ్ల పంపిణీ అవసరం ఆవశ్యకతను పాఠ్య పుస్తకాలలో కాకుండా విద్యార్థుల అడుగుల కష్టాల్లో చూసిన నాయకుడు,సామాన్య విద్యార్థి ప్రయాణాన్ని సైకిల్ ద్వారా సులభతరం చేసిన విద్యారథ వీరుడు బండి సంజయ్ కుమార్.చదువు కోసం విద్యార్థుల అడుగులకు చక్రాలద్దిన నిబద్ధతగల నాయకుని ఔదార్యానికి సమాజం సగర్వంగా నిలబడి సలాం చేస్తుంది



**- ముల్కల కుమార్**





## కేజీబీవీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

### - పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన ప్రసాద్

**సూర్య సారంగాపూర్**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన ప్రసాద్ డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండలంలోని తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన ప్రసాద్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేషన్ ముందు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సిని వెంటనే ప్రకటించాలని బదిలీలతో కూడిన పదోన్నతులు వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర బాధ్యులు తోట రాజేష్, వి రాజగోపాల్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు శ్రీధర్,ఉమేష్,రాజనర్సయ్య,సుద్దాల శ్రీనివాస్,గోపి,నవీన్,నిర్మల,రజిత తదితరులు పాల్గొన్నారు.






## ఉన్నత స్థానమే లక్ష్యంగా విద్యను అభ్యసించాలి

### - మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్

**సూర్య ముత్తారం**

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానమే లక్ష్యంగా చేసుకొని విద్యను అభ్యసించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో,మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ నైపుణ్యాధారిత విద్య ప్రాముఖ్యతను వివరించారు. యువత భవిష్యత్తులో ఉత్తమ ఉద్యోగావకాశాలను పొందే విధంగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియ చేశారు. నేటి ప్రపంచంలో నైపుణ్య విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యతను తెలుసుకొని అందుబాటులో ఉన్న వృత్తిపరమైన శిక్షణను తీసుకోవాలని అన్నారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు అందుబాటులో ఉన్న వొకేషనల్ కోర్సులైన రిటైల్ మార్కెటింగ్ బ్యూటీ వెల్నెస్ అంశాలపై విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రదర్శనల ద్వారా విద్యార్థులు తమకు నేర్పిన నైపుణ్యాలను చక్కగా ఆవిష్కరించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం సమగ్ర క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరము జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎన్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నిర్వహించారు. శిబిరంలో క్షయ అనుమానిత లక్షణాలు గల వారికి తెమడ పరీక్షలు, చెక్కర వ్యాధి, హెచ్ ఐ వి తదితర పరీక్షలు నిర్వహించారు.అనంతరం డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల పైబడి దగ్గు, సాయంత్రం పూట జ్వరము, ఆకలి మందగించడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్నవారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లయితే తెమడ పరీక్షలో క్షయ నిర్ధారణ అయినట్లయితే వారికి ప్రభుత్వ ఆసుపత్రి నుండి డాట్స్ ద్వారా ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని వివరించారు. క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ లు విజయ భాస్కర్ , శైజాద్ సుల్తానా, నర్సింగ్ ఆఫీసర్స్ రాజేందర్ ,హెచ్ ఇ ఓ కృపాకర్, పి హెచ్ యన్ హేమలత, సూపర్వైజర్లు ల్యాబ్ టెక్నీషియన్ ఏ ఎన్ ఎం లు ఆషాలు సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సర్కార్ దళితులకు చేసిన మేలు శూన్యం

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్:** ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దళితులకు మేలు చేసింది శూన్యమని, కేవలం వాగ్దానాలు మాత్రమేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ బస్టాండ్ పక్కన నిర్మాణం నిలిచిపోయి ఉన్న ఎస్సీ కమిటీ హాల్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో దాదాపు కోటి రూపాయల నిధులతో చేపట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హుజురాబాద్ పట్టణంలో 2018 లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ కు పనులు అప్పగిస్తే, నేటికి నిర్మాణ పనులు పూర్తి కాలేదని అన్నారు. 2023లో పనుల పూర్తి కోసం నిధులు కేటాయించిన తదనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. నిర్మాణ పనులు పూర్తి చేయక దుర్గంధంతో నిండిపోయి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. తక్షణమే కమ్యూనిటీ హాల్ ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని హుజురాబాద్ కమిషనర్ ను కోరారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితుల సమస్యలు పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆయన



ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల సంక్షేమం అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదని, గత ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకానికి మంగళం పాడిందని, ముఖ్యంగా హుజురాబాద్ లో రెండో విడత కింద ఇవ్వాల్సిన దళిత బంధు నిధులను నేటికి ఇవ్వకుండా కాంగ్రెస్ దళితులకు అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గం నుండి చేపట్టిన దళిత బంధు పథకంలో రెండో విడత నిధుల విడుదల కోసం దళిత ప్రజలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉపాధి, బతుకుతెరువు కోసం గత ప్రభుత్వం దళిత బంధు కింద అందించిన మొదటి విడత మొత్తంతో లబ్ధిదారులు వ్యాపారాలు ప్రారంభించారని, అయితే చాలీచాలని మొత్తంతో వారంతా వ్యాపారాలు నెట్టుకు రావడం కష్టంగా మారిందని, అందుకే రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసి ఆయా పథక లబ్ధిదారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు పథకం పేరు మార్చింది తప్ప ఏ ఒక్క దళితున్ని నేటికి ఆర్థికంగా ఆదుకున్న పాపాన పోలేదని, వారికి ఏ రకంగా చేయూతనిచ్చిన దాఖలాలు లేవన్నారు. దళితుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచి, అన్ని విధాల ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయడానికి కాంగ్రెస్ కు వచ్చిన ఇబ్బంది ఏంటో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిజంగా దళితుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే హుజురాబాద్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, యాళ్ల సంజీవ రెడ్డి, కొడిమ్యాల పవన్, బొరగాల సారయ్య, కొండల్ రెడ్డి, మోడెపు వినయ్, క్యాస వెంకటేష్, తాళ్లపెల్లి దేవేంద్ర, రాజేష్ ఖన్నా, కొండల్ రెడ్డి, చత్తర్ సింగ్, మొలుగురి రాజు, గుర్రం సంతోష్, తాళ్లపల్లి హరీష్, సుధాకర్, తూర్పాటి రమేష్, దళిత నాయకులు మరిపెల్లి శ్రీనివాస్, మల్లయ్య వేల్పుల ప్రభాకర్, బొడిగ మల్లయ్య, తునికి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ


**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-10 సంవత్సరంలో పదవ తరగతి చదివిన బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి చెందిన నారపాక బల్లగిరి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థంగా అతని స్నేహితులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ అందించారు. ఈ సందర్భంగా బల్లగిరి స్నేహితులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్ర రామచంద్ర రెడ్డి, మండల విద్యాధికారి కిషోర్, మాజీ సర్పంచులు మహేందర్ రెడ్డి నారబోయిన గంగాధర్ లు అభినందించారు. ఈ సందర్భంగా బల్లగిరి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ప్రధాన కార్యదర్శి చేకూట శేకర్ యాదవ్, ధర్మయ్య ,చేకుట మోహన్ యాదవ్, ఆయన మిత్రబృందం సుమన్, ఉపేందర్, వెంకటేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా ఇల్లంతకుంట ప్యాక్స్ కు చెక్కు అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు సంఘాలు ఎంపిక కాగా, ఇల్లంతకుంట ప్యాక్స్ కు రైతు ఉత్పత్తిదారుల సంస్థ నుండి రూ. 3.16.000 ల చెక్కును రాష్ట్ర సహకార సంఘాల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు చేతుల మీదుగా ఇల్లంతకుంట చైర్మన్ గొడుగు తిరుపతి కి అందజేశారు. మంగళవారంహైదరాబాద్ రాజేందర్ నగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ జయశంకర్ ఆడిటోరియంలో రాష్ట్రంలో ఎంపిక కాబడిన సంఘాల చైర్మన్,సిఇఓ,లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా డిసిఓ రామకృష్ణ,6 సంఘాల చైర్మన్లు,హాజరయ్యారు.ఈ సమావేశంలో ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గొడుగు తిరుపతి, సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్, సీఈవో చిట్టి రవీందర్ రెడ్డి, వివిధ మండలాల వారున్నారు.

## డబుల్ బెడు బిల్లు రావడం లేదని కాలనీ ప్రజలు నిరసన


**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో డబుల్ బెడు బిల్లు రావడం లేదని కాలనీ ప్రజలు మంగళ వారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు .మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణకు సహ కరించాలని గ్రామ పెద్దలు అధికారులు రోడ్డు కు ఇరువైపుల ఉన్న ప్రజలు అందరితో మాట్లాడి రోడ్డు వెడల్పు చేయడానికి మీ ఇల్లు ఇప్పి వెనుక కట్టుకోవాలి ఊరు మండల అభివృద్ధికి సహకరించాలని చెప్పడంతో వారి మాటలు విని రోడ్డు వెంట ఇల్లు పోయినా వారికి డబుల్ బెడ్ మంజూరు అయ్యిందనీ ఇల్లు కట్టుకోవాలని చెప్పారు. అప్పు తెచ్చి ఇల్లు కట్టుకున్నక బిల్లు ఇవ్వడం లేదనీ నాయకులు చెప్పినము తహసిల్దార్ కార్యాలయంలో లెటర్ ఇచ్చాము. కలెక్టరు సారుకు మా డబుల్ బెడ్ రూం ఇల్లు పైసలు ఇప్పించాలని లెటర్ ఇచ్చి విన్నవించాం. అయినా ఇప్పటి వరకు నయ పైసా రాలేదు సారు .రెక్కాడితే గానీ డొక్కా ఆడని కుటుంబాలు మావి అయినా ఊరు, మండల అభివృద్ధి, కోసం సహకరిస్తే మాకు అప్పులు తప్ప పైసా బిల్లు రాలేదని ఎవ్వరికీ చెప్పినా పట్టించు కోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన కలెక్టర్ సారు మా కాలనీ ప్రజల గోడు వినండి సారు.. రెండు ఏళ్ళు గడిచినా ఇళ్ళ పైసా రాలేదు సారు మా గోడు విని ఇళ్ళ బిల్లు ఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,ఇస్మాకు ,సంజీవ్, ఆనందం , కాంతయ్య,బాబు,రాములు, దేవయ్య ,కాలనీ వాసులు ఉన్నారు.

## ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సన్మానం

**సూర్య, సిరిసిల్ల టౌన్**





తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ సిరిసిల్ల డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభను సోమ వారం నిర్వహించారు.జూన్ మాసంలో అత్యధిక ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనపర్చిన డ్రైవర్లు ఎం.నరసయ్య ఆదా చేసిన డీజిల్ 76.26 లీటర్లు, బి. నర్సింగ్ ఆదా చేసిన డీజిల్ 67.65 లీటర్లను సిరిసిల్ల డిపో మేనేజర్ ఏ.ప్రకాశ రావు అభినం దిస్తూ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరి సిల్ల ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకొని డీజిల్ ఆదా చేసి డిపో అభి వృద్ధికి పాటుపడాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ద్వారా గ్రామాల్లో "వెలుగు" నింపుతాం

### - లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో లైన్స్ క్లబ్ ద్వారా వీధి దీపాలు అందించి గ్రామాల్లో వెలుగు నింపుతున్నామని లయన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్, కారోబార్ రాచకొండ భీమరాజులకు 50 విద్యుత్ దీపాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్ క్లబ్ ద్వారా ఇప్పటికే జూలపల్లి లో 100, కమాన్ పూర్ గ్రామ పంచాయతీకి 100, గుండారంలో 50 విద్యుత్ దీపాలు అందజేయడం జరిగిందని అన్నారు. లయన్ ల ద్వారా మరిన్ని సేవలు చేసేందుకు ముందు వస్తున్నామని అన్నారు. ఆగస్టు 4న రొంపికుంట గ్రామంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ గిరి రాము, బండ సాయి శంకర్, గాదె బాలు, జబ్బర్ ఖాన్, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 6వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్థులు 6 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామస్థులు చేస్తున్నారు. కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టే ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందో ళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎవరు స్పందించడం లేదని, గ్రామస్థులు గ్రామ పంచాయతి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని, లేనిచో అమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సింగరేణి డ్రైనేజ్ పనులు నిలిపివేయాలి

### - బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవర ణలో నుంచి కొత్తగా ఏర్పడిన లద్నాపూర్ ఫ్లాట్ల డ్రైనేజ్ నీరును తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తుందని, వెంటనే ఈ డ్రైనేజీ పనులను దారి మళ్లిం చాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చిన్న పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని ఈ డ్రైనేజీ ఏర్పడితే వర్షాకాలం వరదల వల్ల పాఠశాలలోకి డ్రైనేజీ మీరు చేరి పిల్లలు అనారోగ్య పాలయే అవకాశం ఉందని, ఇది వ్యవసాయ భూములకు ఉపయోగపడే కాలువ అని వర్షాకాలంలో రామగిరి జిల్లా నుంచి ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ నుంచి ఈ కాలువ లోకి వరద నీరు వస్తాయని, ఇప్పుడు ఇక్కడ డ్రైనేజీ నిర్మిస్తే డ్రైనేజ్ నీరు అంతా పాఠశాలలోకి ప్రవహిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం ఇక్కడ చదువుకుంటున్న పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఈ డ్రైనేజీ పనులను అడ్డుకుంటామని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం రత్నాపూర్ గ్రామపంచాయతీ యొక్క అనుమతి తీసుకోకుండా ఈ డ్రైనేజీ పనులు ప్రారంభించిందని గ్రామ పంచాయతీ సిబ్బంది చెబుతున్నారని మరియు ఈ డ్రైనేజ్ ఏర్పడితే తమ పిల్లల భవిష్య త్తు ఎట్లా అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఈ డ్రైనేజ్ పనులను దారి మళ్లించాలని ఒక నియతం లెక్క వ్యవహరించొద్దని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ పాఠశాలను సందర్శించిన వారిలో రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ , బిజెపి పట్టణ అధ్యక్షుడు చిదురాల శివకుమార్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి "చెత్త" శుద్ధి లేదు

## - మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో చెత్త పేరుకు పోతుందని, కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు అని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత విమర్శిం చారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో నాయకులతో కలిసి శ్రమ దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకుల తో కలిసి ఈ రోజు చెత్త తీసే కార్యక్రమం పెట్టుకునమని దీనితోనైనా ప్రభుత్వనికి కన్ను విప్పు కలగాలని అన్నారు. అవగాహన లేని రేవంత్ రెడ్డి పాలన వల్ల గ్రామాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని గాంధీజీ కన్నా గ్రామ స్వరాజ్యం కెసిఆర్ గారి హయాంలో నెరవేరిందని అన్నారు. కరోన మహమ్మారిని ఎదురుకున్నాము అంటే పల్లె ప్రగతి వల్లే అని అన్నారు.రాష్ట్రంలో దాదాపు 20 నెలల నుండి సర్పంచ్ లు లేక బల్బు పెట్టే పరిస్థితి లేదని,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరిగి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. పెండింగ్లో ఉన్న సర్పంచ్ ల బిల్లు లు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్, జక్కుల తిరుపతి, ఎల్లా రాజన్న, నాదెం శంకర్, గంగాధర్, రాజన్న, మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్న శ్రీనివాస్, సీనియర్ నాయకులు కమలాకర్ రావు, హరీష్, అది రెడ్డి, అరె రాజేందర్, ధర్మయ్య, గంగన్న, మహిళలు బస భాగ్య, లక్ష్మీ,రామ,తేజ,లక్ష్మీ, రాజవ్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### - ఎంసీసీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మండలంలోని కొలిమికుంటలో గ్రామ ఇంచార్జి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేం దర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో అవినీతి లేని పరిపాలన అందిస్తున్నామన్నారు . రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్ర మంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం నాయకులు ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, ఆకుల సురేష్, అనుమల్ల సత్యం, గుంటి స్వరూప, గోస్కుల కొమురెల్లి, కొట్టె చందు, నూనె చందు, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, చిల్ల ఐలయ్య, పెరుక శ్రీనివాస్, బండారి రాజేశ్, నూనె శేఖర్, జహంగీర్, బండారి అఖిల్, వద్లూరి నాగరాజు, రాజ్ కుమార్, చొక్కల్ల లక్ష్మణ్, గుర్రం చిన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

### - బీసీ నాయకుడు చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకోటి శ్రీకాంత్



**సూర్య మల్యాల**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలమంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని బిసి నాయకుడు చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి శ్రీ కోటి శ్రీకాంత్ అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ ప్రభుత్వం మాట నెరవేర్చు కున్నారన్నారు,బీసీల హృదయాల్లో చిరస్థాయిగా వారి స్థానం ఉంటుంద న్నారు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మాకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాల న్నారు. 32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన బీ.ఆర్.ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలన్నారు,బీజేపీ పార్టీ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు,దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

**సూర్య మల్యాల**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే విజయం సాధిస్తుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు మంగళవారం మండలంలోని పట్టణాలు రాజారాం రాంపూర్, ఓగులపూర్ నూకపల్లి గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు గ్రామపంచాయతీలు అభివృద్ధిలో పథంలో నడిచినాయి 60 ఏళ్ల అభివృద్ధికి నోచుకోని పల్లెలు నేను ఎమ్మెల్యే గా ఉన్న గత ఐదు సంవత్సరాల పాలనలో అద్భుతంగా అభివృద్ధి చెందినవి అని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల గెలుపునకు నాయకులు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని న్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదన్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి ఓగులాపూర్ మాజీ సర్పంచ్ సరోజన పొన్నం ఏడిపల్లి అశోక్, తైదల శ్రీలత,క్యాతం భూపతిరెడ్డి, బొంకురి వేణురావు, కమటం గంగరాజం, అమీర్, అల్లూరి అనిల్ రెడ్డి, భూసి గంగాధర్, కిష్టన్రెడ్డి, మిట్టపల్లి దశరథం, జోగినిపల్లి శ్రీనివాస్ గౌడ్, రంజిత్ ఆకుల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధనలో సిసి కెమెరాలు ప్రముఖ పాత్ర

**సూర్య, వీణవంక**

నేర పరిశోధన విభాగంలో ప్రముఖ పాత్ర వహించేవి సిసి కెమెరాలు అని ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు. వీణవంక లో ఫర్టిలైజర్ షాపులను నిర్వహిస్తున్న మల్లారెడ్డి, సురేష్ రెడ్డి, వీరారెడ్డి, విష్ణు లు తమ వంతు సహాయంగా సోలార్ సిసి కెమెరాను ఎస్ఐ ఆవుల తిరుపతి కి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సోలార్ సిసి కెమెరాలు అందజేసిన ఫర్టిలైజర్ షాపు వారికి ఎస్ఐ తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దొంగలను పట్టుకునేందుకు నిఘా నేత్రాలు ప్రజలకు రక్షణ కవచాలుగా పనిచేస్తూ ప్రముఖ పాత్ర వహిస్తాయని, పోలీసులకు నిఘా నేత్రలు ఎంతో సహకరిస్తాయని, అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం చేకూరుతుందన్నారు.

## క్వార్టర్ కూలిన పైకప్పు ...ఓవర్ మెన్ కి తప్పిన భారీ ప్రమాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–2 డివిజన్ పరిధిలోని పోతన కాలనీ లోని క్వార్టర్స్ 65 బ్లాక్ లోని 908 క్వార్టర్ పై కప్పు కూలి ఓవర్ మెన్ రాకేష్ కి స్వల్ప గాయాలు కాగా భారీ ప్రమాదం తప్పింది. క్వార్టర్ పై కప్పు కూలడంతో తృటిలో ప్రమాదం తప్పింది. రాకేష్ ఆర్జీ–2 డివిజన్ లోని వకీల్ పల్లి గనిలో ఓవర్ మెన్ గా పని చేస్తున్నారు.

## అప్మెల్ కంపెనీకి సెక్రటరీ గుండా శ్రీనివాస్ బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ (ఎస్ సిఈఎస్) లో కంపెనీ సెక్రటరీ గా పనిచేస్తున్న గుండా శ్రీనివాస్‌ను విజయ వాడ అప్మెల్ కంపెనీ కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## మోడల్ స్కూల్ ని సందర్శించిన వైద్యాధికారి డాక్టర్ కార్తీక్

**సూర్య బోయినపల్లి..**



మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను మంగళవారం రోజున బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ , సూపర్వైజర్ శశి కుమార్ ఆరోగ్య కార్యకర్తలు ఉషాదేవి, అశోక్, రాజ్ కుమార్ లు సందర్శించి స్కూల్ పిల్ల లకు ఆరోగ్య సూచనలు, హాండ్ వాషింగ్ టెక్నిక్, సీజనల్ వ్యాధులు మలేరి యా, డెంగ్యూ, చికెన్ గున్యా పై అవగాహన కల్పించారు.. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మా సంబంధిత ఆరోగ్య కార్యకర్తలకు, ఆశ కార్యకర్తలకు సమాచారం వెంటనే అందించగలరని , నేరుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని సందర్శించాలని వైద్యాధికారి కార్తీక్ తెలియజేశారు.స్కూల్ పరిసరాలను, కిచెన్, హాస్టల్ పరిశీలించి, ఎప్పటికప్పుడు చెత్త చెదారం లేకుండా, స్కూల్, హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్నచోట అబెట్ ని స్ప్రే చేయాలని శానిటేషరీ సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కే. రఘునాథ్ ,హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త తిరుమల, తదితరులు పాల్గొన్నారు..

## జ్ఞాన సరస్వతి ఆలయంలో గోరింటాకు మహోత్సవం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణం శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.మొదట అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు గోరింటాకు ధరించుకొని ఆటపాటలతో వైభవంగా అమ్మ వారికి పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ సెలక్షన్స్ గాలి అశోక్–సరిత చొప్పదండి వారు బహుమతులు అందచేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి,నవ్య కుమార్ స్వామి భక్తులకు ఆశీర్వదించగా ఆలయ కమిటీ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి,గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం అరుణ,జానపద కళారత్న జాతీయ అవార్డు గ్రహీత డోలక్ రాజు,గుర్రం మల్లారెడ్డి, సిరిపురం లడ్డు తదితర మహిళలు పాల్గొన్నారు.

## బిల్లులు రాక అప్పుల బాదాతో సర్పంచ్ భర్త ఆత్మహత్య యత్నం

### - పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని లక్ష్మిదేవిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చోటు చేసుకుంది వివరాల ప్రకారం.గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది ఆత్మహత్య యత్నం చేసుకోవడంతో కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ట్లు తెలిపారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సంకె రవిశంకర్ పరామర్శించి ఓదార్చారు సర్పంచులు రావల్సిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎలక్షన్‌లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి ఆత్మహత్య యత్నం చేసుకున్న రవి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన వెంట బి.ఆర్. ఎస్.మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు.మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం పైన విలసాగర్ క్లస్టర్‌లో రైతులకి శిక్షణ

**సూర్య బోయినపల్లి**

సేంద్రీయ వ్యవసాయంతో అధిక లాభాలు రసాయన రహిత సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ఆయా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ అన్నారు. మంగళవారం బోయినిపల్లి మండలం విలాసాగర్ రైతువేదికలో రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంపై శిక్షణ ఇచ్చారు. రసాయన, క్రిమిసంహారక మందులతో కాకుండా ప్రకృతి వ్యవసాయంతో పంటల దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రణీత, ఏఈఓ రజిత ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్లను అమలు చేసినందుకు సంబరాలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కేబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ మంగళవారం సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ మాట్లాడుతూ 2023 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సభకు వచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు చేస్తాం అని చెప్పటం, అధికారంలోకి రాగానే సిఎం రేవంత్ రెడ్డి, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తుంటే, ఇదంతా తమ వల్లే సాధ్యమైందని బిఆర్ఎస్ జాగృతి నాయకుం ాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ హయాంలో సిఎంగా కెసిఆర్ చేయలేని పనులను సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్నందుకు సంబరాలు జరుపుకుంటున్నార అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కదారి మల్లేశం, బిసి సెల్ మండల అధ్యక్షుడు కంచర్ల రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొండూరి రాజేష్ , సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, నాయకులు జమల్పురి రాజేందర్,ముమ్మడి స్వామి, రాజమల్లు, లింగాల అజయ్, గడ్డమీది గంగయ్య, సుల్తాన్, కాసారపు శ్రీకాంత్, అంత దుపుల జలంధర్, మంద శ్రీను, చింటూ, ఆరె మధు, చీకట్ల మహేందర్, ఎగుర్ల మహేష్, అల్లేశ్వరి గణేష్, చిరంజీవి, జగన్మోహన్ రెడ్డి, కోలకాని సత్యం, పాశపు కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా మహిళలకు స్వీట్ల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అలుపెరుగని యోధుడు కాల్వ శ్రీరాంపూర్ అభివృద్ధి ప్రదాత పేదల బతుకుల్లో ఆనందం నింపే నాయకుడు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అని కూస సతీష్, బాలే శివప్రసాద్ లు అన్నారు.మంగళవారం సారయ్య గౌడ్ పుట్టినరోజు వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో రైతు కూలీలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపగోని సారయ్య గౌడ్ మండలాన్ని మరింత అభివృద్ధి పరచాలని రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల పక్షాన ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నట్టు వారు తెలిపారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తే జీర్ణించుకోలేకపోవడం సిగ్గుచేటు

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్**

**సూర్య తంగళ్ళపల్లి**

మండల కేంద్రంలో జిల్లెల్ల గ్రామ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక నేతలను పురమా యించి అనర్హులకు ఇండ్లు పంపిణీ చేయమని చెప్పిన చరిత్ర కేటీఆర్ ది,చేసిన తప్పులకు రేపో మాపో జైలుకు పోతానని భయంతో రాష్ట్రాలు తిరుగుతున్న వ్యక్తి కేటీఆర్,ఓడిపోయిన సైతం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు అండగా ఉంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి, పార్టీలకు అతీతంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరిగిందని,తోట ఆగయ్య మాట్లాడడానికి సిగ్గుండాలి, తప్పుడు పనులకు నాయకుడివి నువ్వు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఎవరికి చరిత్ర మీరు సిరిసిల్లలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కౌన్సిలర్లు దోచుకున్నది నిరూపిస్తాం.నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే జీర్ణించు కోలేకపోవడం సిగ్గుచేటు,ప్రజా ప్రభుత్వా న్ని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మానేరు వాగు నుండి ఇసుకను దోసుకెళ్లిన బిఆర్ఎస్ నాయకులు ఇసుక గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,గడ్డం నరసయ్య,ఆకునూరి బాలరాజు తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి నాయకులు మాట్లాడిన ఆ మాటలని తీవ్రంగా ఖండించారు.టిఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల మానేరు వాగు నుండి ఇసుకను దోచుకెళ్ళి ఎంతోమంది ప్రాణాలను తీసారని గుర్తు చేశారు. అలాంటివారు ఇసుక గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు దున్నుకోవడానికి భూములు ఇంటి నిర్మాణానికి ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.కేకే మహేందర్ రెడ్డి స్థానికుడు కాబట్టే ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అలాంటి నాయకున్ని పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.ఇంకొకసారి ఇలాంటి పిచ్చి పూతలు పూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు చంద్రకళ,వైద్య శివ ప్రసాద్, ఆకునూరి బాలరాజు,ఆడెపు ప్రభాకర్,ఎల్లె లక్ష్మీనారాయణ, రెడ్డినాయక్,భీమారం శ్రీనివాస్, నేరెళ్ల శ్రీకాంత్,కమలాకర్ రావు,గడ్డం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసం గోరింటాకు వేడుకల్లో మనాలి ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

సంస్కృతీసంప్రదాయాల ప్రాధాన్యతలో భాగంగా ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆషాఢ మాసం గోరింటాకు వేడుకల్లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. గోదావరిఖని పట్టణంతోపాటు ఎన్టీపీసీ కృష్ణ నగర్ కు చెందిన మహిళలు ఈ గోరింటాకు వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా పాల్గొనడం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి, సామాజిక సేవాకురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా, స్త్రీల ఆరాధనకు సంబంధించిన ఈ గోరింటాకు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలు స్నేహపూర్వకంగా తనతో మమేకమై, వారి ఆనందాన్ని పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాల్లో ఆషాఢ మాసానికి ఒక విశేష స్థానం ఉందని, ఈ మాసంలో జరుపుకునే గోరింటాకు వేడుకలు మహిళల ఐక్యత, శ్రేయస్సు, సౌభాగ్యనికి నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రతి మహిళ సాధికారతకు, అభివృద్ధికి అంకితభావంతో పనిచేయడం జరుగుతుందని చెప్పారు.

## టి డబ్ల్యూ జె యు జిల్లా అధ్యక్షుడు చీటి కి ఘన సన్మానం

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూని యన్ జిల్లా అధ్యక్షుడు (ఐ జె యు) చీటి శ్రీనివాస రావును మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష - కార్యదర్శులు బుర్రి గణేష్, మొలిగే సుదర్శన్‌ల ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం మొన్న జరిగిన జర్నలిస్టు యూనియన్ ఎన్నికలలో ఘన విజయం సాధించి మొదటి సారిగా మండలానికి వచ్చిన అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గంను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన ప్రతి జర్నలిస్టులు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, నివేశన స్థలాల ఇప్పించాడానికి ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పనులు జరిగేలా చూస్తానని అన్నారు. జర్నలిస్టుల ప్రమాదాలకు గురై మరణిస్తే వారి కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం హరి కృష్ణ, అల్లే రాము,ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,స్థానిక విలేకరులు గాండ్లోజి నరేష్ బాబు, గజాబీంకార్ నవీన్, ఆలీ, బెజ్జా రపు రాము, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లను పట్టుకున్న పోలీసులు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**




అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను రెవెన్యూ, పోలీస్ సిబ్బంది మంగళవారం పట్టుకున్నారు. పట్టణ శివారులోని పెద్దగుండు సమీపంలో వాహనాల తనిఖీలు చేపడుతుండగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.టిప్పర్ యజమానులు,డ్రైవర్ల పైనా కేసు నమోదు చేశారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు.

**- అభిమాన కార్యకర్తల ఆధ్వర్యంలో అన్నదానం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గంగారం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూస సతీష్, నేదురు రమేష్, ముస్కు శ్రీనివాస్, బాలే శివప్రసాద్, ముస్కు డిగ్రీ తిరుపతి, ఆవుల తిరుపతి ,కొనుకటి శ్రీకాంత్, చీర ఓదెలు ,రానవెన రవి, ముస్కు కొండల్ రెడ్డి, మేడి శంకర్, పాలకుర్తి పరశురాములు గౌడ్, ఈద పురుషోత్తమ రెడ్డి,ముష్కె రాజ్ కుమార్, గంగారం డ్రైవర్ అసోసియేషన్ నూనె అశోక్ లు వారి సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ కు రూ.35 లక్షలతో సోలార్ ఫెన్సింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ చుట్టూ "సోలార్ ఫెన్సింగ్" నిర్మించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు రూ.35 లక్షలతో టెండర్లు పూర్తి అయ్యాయి. సెంటినరీ కాలనీ లో ముల్కలపల్లి ప్రాంతంలో డిసెంబర్-2021 లో రూ.200 కోట్లతో 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. 250 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. ప్రహరీగోడ ఉన్నప్పటికీ ప్లాంట్ లో కేబుల్, ఇతరత్ర మెటీరియల్ చోరీ జరుగుతుంది. ఈ క్రమంలో 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రహరీ గోడ చుట్టు సోలార్ ఫెన్సింగ్ వేయాలని యాజమాన్యం నిర్ణయించింది.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తుం దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని దుమాల గ్రామ సమీపంలో తుర్కా కాశీ కాలని లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. కాలనీకి చెందిన షేక్ రుబీనా మహబూబ్ ఇంటి నిర్మాణం బేస్మెంట్ లెవెల్ కాగానే వారికి లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ కావడంతో సంతోషంగా ఇంటి నిర్మాణాన్ని చేసుకుంటున్నారని అన్నారు తురక కాశి కాలనీ




లో 9 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని తెలిపారు. గ్రామంలో 30 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ స్థాయి వరకు వచ్చాయన్నారు మండలంలో ఇప్పటికే చాలామంది లబ్ధిదారులకు బేస్మెంట్ బిల్లులు పొందడం జరిగిందని రెంటల్ లెవెల్ స్లాబులు కూడా పడ్డాయని అన్నారు. గత పది సంవత్స రాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నెరవేరని కల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, దుమాల మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అనవేని రవి, నాయకులు గంట బుచ్చగౌడ్, మొగుళ్ళ మధు, పాత పెల్లి మనోజ్, ఉల్లి ఎల్లం, వుల్లి అంజయ్య, గ్రామ కార్యదర్శి మహేందర్ లబ్ధిదారులు ఉన్నారు.

## భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష

**సూర్య, తంగళ్లపల్లి**



భార్యను వేధించిన కేసులో భర్త కంది రమేష్ కి సిరిసిల్ల రెండవ అదనపు మెజిస్ట్రేట్ గద్దం మేఘన మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువడించినట్లు తంగళ్ళపల్లి ఎస్ ఐ ఉపేంద్ర చారి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కంది పద్మ కి బద్దనపల్లి గ్రామానికి చెందిన కంది రమేష్ తో 2001 సంవత్సరంలో వివాహం జరిగింది.వీరికి ముగ్గురు పిల్లలు సంతానం కలదు రమేష్ మద్యంకు బానిస అయ్యి పద్మను, పిల్లలను నిత్యం వేధించేవాడు. ఈక్రమంలో 2017 జూలై 4న రమేష్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యను డబ్బులు ఇవ్వాలం టూ వేధించాడు దానికి ఆమె అంగీకరించకపోవడంతో ఆమెను తీవ్రంగా కొట్టగా అడ్డువచ్చిన పద్మ తల్లిని కూడా కొట్టాడు.పద్మ ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసి రమేష్ ని రిమాండ్ చేసిన అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్ది విక్రాంత్ వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ శ్రీకాంత్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా,సాక్ష్యదారాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ మేఘన నిందితుడు రమేష్ కి మూడు సంవత్సరాలు శిక్ష విధించినట్లు ఎస్.ఐ తెలిపారు.

## ఆర్జీ-3 లో రూ.126 కోట్ల 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు గ్రహణం!

**- చేతులెత్తేసిన జెన్ సోల్ కంపెనీ - నిలిచిన సోలార్ ప్లాంట్ పనులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులలో జెన్ సోల్ కంపెనీ చేతులెత్తేసింది. అక్టోబర్-2022 లో ఈ ప్లాంట్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. 105 ఎకరాలలో రూ.126 కోట్లతో 22 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం చేస్తున్నారు. ఓసీపీ-1 డంప్ యార్డ్ పై సోలార్ ప్లాంట్ పనులు జరుగుతున్న క్రమంలో గుజరాత్ కు చెందిన ఈ కాంట్రాక్టర్ పలు సమస్య లలో ఇరుక్కుని పనులు వదిలివేసినట్లు తెలిసింది. డిసెంబర్-2023 లో ప్రారంభించవల్సిన ఈ ప్లాంట్ 18 నెలలు దాటిన ప్రారంభానికి నోచుకో లేదు. పలువురు సబ్ కాంట్రాక్టర్ లకు బిల్లులు కూడా చెల్లించలేదని తెలిసింది. కాగా ఇప్పటి వరకు సుమారు రూ.106 కోట్ల పనులు పూర్తి అయినట్లు తెలిసింది. పవర్ ప్లాంట్ నిర్మాణం ఆగిపోవడంతో జెన్ సోల్ కంపెనీ తో జాయింట్ వెంచర్ ఉన్న దయానర్ కంపెనీకి టెండర్లు అప్ప గించే ప్రయత్నంలో సింగరేణి సంస్థ ఉన్నట్లు తెలిసింది. జెన్ సోల్ కంపె నీని బ్లాక్ లిస్ట్ లో వేసే ఆలోచనలో యాజమాన్యం ఉన్నట్లు సమాచారం.

## సైబర్ నేరాలపై పోలీసు అవగాహన


**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై, గంజాయి మత్తు పదార్థాలపై, డయాల్ 100 పై, ట్రాఫిక్ నిబంధనల గురించి మంథని సీఐ బి రాజు ఆధ్వర్యంలో రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ టీ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. రామగిరి పిఎస్ సిబ్బంది కలిసి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

## ఉత్తమ ప్యాక్స్ అవార్డు అందుకున్న చైర్మన్,సీఈఓ

**- అందరి "సహకారం"తోనే బెస్ట్ సొసైటీ అవార్డు చైర్మన్**

**సూర్య, చొప్పదండి**



ఉత్తమ సహకార సంఘం అవార్డు చొప్ప దండి పిఏసిఎస్ దక్కిం చుకున్న సంగతి అంద రికి తెలిసిందే. ఈ అవార్డును నాబార్డ్ 44వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం హైద్రాబాద్ లో వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా చైర్మన్ వెల్మ మల్లారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీకి ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంఘానికి ఎల్లవేళలా అండగా ఉంటున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు రవీందర్ రావు, సీఈవో సత్యనారాయణ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సహకార శాఖ ద్వారా ఆడిటింగ్ సకాలంలో పూర్తి చేయించి, అన్నివిధాలుగా సంఘా నికి మార్గ నిర్దేశం చేస్తున్న జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘ పాలకవర్గం సమష్టిగా సభ్యుల అవసరాలకు తగ్గట్టుగా తగు నిర్ణయాలు తీసుకొని, వాటిని సిబ్బంది ద్వారా అమలు పరిచి సంఘం ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నామని చెప్పారు. అప్పులు తీసుకొని సకాలం లో తిరిగి చెల్లిస్తున్న రైతుల వల్లే సంఘానికి పేరు రావడం జరిగిందని అన్నారు. సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, కార్యదర్శి కళ్యం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**సూర్య, ముత్తారం**



ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామానికి చెందిన బియ్యని రవీందర్ (40) పురుగుల మందు తాగి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, ముత్తా రం ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివ రాల ప్రకారం బియ్యని రవీందర్ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ ఉండేవాడు టీ బి వ్యాధితో బాధపడుతూ ఉండేవాడని హాస్పటల్లో టీబీ వ్యాధికి చికిత్స తీసుకుంటుం డగా కొడుకు బియ్యని అజయ్ ఎలాంటి పనులు చేయకుండా చదువు కోకుండా మద్యం తాగుతూ తిరుగుతూ ఉండేవాడని తెలిపారు. మద్యం తాగుతూ, చదువుకోకుండా తిరగవద్దు అని పొలం పనులు చేయాలని తండ్రి హెచ్చరించగా ఇద్దరి మధ్యలో గొడవ జరగగా మాట మాట పెరిగి గొడవ పెద్దది కాగ రవీందర్ ఇంటి లోపలికి వెళ్లి ఏదో పురుగుల మందు తాగి బయటికి రాగా రవీందర్ దగ్గర వాసన రావడంతో ఇదేంటని అడగగా పురుగుల మందు తాగాను అని చెప్పాడని అన్నారు. వెంటనే అంబులెన్స్ లో పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకపోగా పరీక్షించిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో కరీంనగర్ లోని ప్రవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారని తెలిపారు. భార్య బియ్యని సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## తమిళనాడు జంబోరిలో సేవలందించిన సదయ్యకు డైరెక్టర్ నవీన్ నికోలస్ అభినందన

**సూర్య, కరీంనగర్**




తెలంగాణ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర అసోసియేషన్ నిర్వహించిన జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ మంగళవారం హైదరాబాద్‌లో జరిగింది. కరీంనగర్ జిల్లాని ప్రాతినిధ్యం వహిస్తూ అడిగొప్పు ల సదయ్య జిల్లా వార్షిక నివేదికను సమర్పించారు. జనవరిలో తమిళనా డులో జరిగిన జాతీయ వజ్రోత్సవ జంబోరిలో సేవలందించినందుకు గుర్తింపుగా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ సదయ్యను మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సేవాభావం, పౌరసత్వ విలువలు పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర కీలకమని, అన్ని పాఠశా లల్లో యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఈనెల 20న ఆర్టీసి ప్రత్యేక బస్సు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఆర్టీసి డిపో పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల కోసం ఈనెల 20న హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు హుజురాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ అన్నా రు. మల్లూరు, మేడారం, రామప్ప, లక్నవరం వెళ్లే వారి కోసం హుజురా బాద్ డిపో నుండి జూలై 20 తేదిన ఉదయం 6 గంటలకు ప్రత్యేక బస్ వెళ్తుందని అన్నారు. బస్ టికెట్ ధర పెద్దలకు 800 రూపాయలు, పిల్లలకు 430రూపాయలు అని ఆయన అన్నారు. టికెట్ బుకింగ్ కొరకు 99592 25924, 9704833971, 9866117385, 9247159535, 917732 4963 సంప్రదించాలని ఆయన అన్నారు. ప్రయాణికులతో పాటు, విహార యాత్ర కోసం వెళ్ళే వారికి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు అతి తక్కువ ధరకు స్పెషల్ బస్ ఇస్తాము అని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ లో స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమం

**సూర్య, వీణవంక**




తెలంగాణ మోడల్ స్కూల్ జూని యర్ కళాశాల ఘన్ముకులలో ఆద ర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, మై భారత్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శోభారాణి హాజరై విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండా లని పేర్కొన్నారు. అదే విధంగా ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధు సూదన్ రెడ్డిని అభినందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ యువతను మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్, ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్ రావును కలిసిన గురుద్వార్ కమిటీ ప్రతినిధులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజ కవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావును నూతనంగా ఎన్నికైన గురుద్వార్ ప్రబంధ్ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురుద్వార్ కమిటీ అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్ సింగ్ ప్రధాన కార్యదర్శి సర్దార్ యశ్పాల్ సింగ్ ను రాజేందర్ రావ్ శాలువాతో సత్కరిం చారు. అనంతరం వారు రాజేందర్ రావుకు బోకే అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ త్వరలో గురు ద్వార్‌ను సందర్శిస్తానని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ అమన్ జిత్ సింగ్, గురుద్వార్ ప్రబంధ్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శీత్లా భవాని ఉత్సవాలకు హాజరైన కేంద్ర మంత్రి

**- సాతీ భవాని అమ్మవారి ఆలయానికి బోర్, కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని హామీ**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ లోని పద్మానగర్ బైపాస్ చౌరస్తా కట్టరాంపూర్ సమీపంలోని బంజారాల ఆరాధ్య దైవం సాతీ భవానీ అమ్మవారి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు బోర్ వేయిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చా రు. గిరిజనుల తొలి పండుగైన శీత్లా భవానీ ఉత్సవాలకు బండి సంజయ్ హాజరయ్యారు. గిరిజనులతో కలిసి సాతీ భవానీ అమ్మవారిని దర్శించుకు న్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ

**- జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య, జమ్మికుంట**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే మండలాల వారిగా పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించుకుంటూ కార్యాచరణను రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలుస్తామని హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంపిటిసి, జడ్పిటిసి



స్థానాలకు పోటీ చేస్తామని ఇందుకు అనుగుణంగా క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్లు నిర్మించి పేదలకు పంచకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుందని అటు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆపార్టీలకు ఎంత ప్రేమ ఉందో తెలియజేస్తుందని అన్నారు. తక్షణమే జమ్మికుంట మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌లలో ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని అర్హులైన వారందరికీ సిపిఐ ఆధ్వర్యంలో ఆక్రమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శిలు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్ నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బలహీన వర్గాలకు నష్టం

**సూర్య, హుజురాబాద్**

కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పిల్లల కోసం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లుతుందని, మెజారిటీ ప్రజలకు నష్టం వాటిల్లే ఈడబ్ల్యూఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేయాలని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణ పిల్లల కోసం ఉద్యమాలు లేకున్నా, డిమాండ్ లేకున్నా పార్లమెంట్‌లో చట్టం చేశారని, అగ్రవర్ణాల్లో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత వల్ల బిసి, ఎస్సీ, ఎస్టీలకు



నష్టం జరుగుతుందని, 3 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ ఏమిటని, 50 శాతం పరిమితి రిజర్వేషన్ల అది దాటరాదని చట్టం చెప్తుందని, పార్లమెంట్‌లో అగ్రవర్ణాల పార్టీలన్ని కలిసి బిల్లు పాస్ చేసుకుని చట్టం చేశారని, దేశమంతా అమలు పరుస్తున్నారని, కింది వర్గాలకు నష్టం జరుగుతుందని తెలిసి పెద్దకుట్రలో భాగమే 10 శాతం రిజర్వేషన్ అమలు పరచడమని, ఈ దేశ మూల నివాసులైన ఎస్సి, ఎస్టీ, బిసిలు ఆలోచన చేసుకొని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఈ చట్టానికి వ్యతిరేకంగా ఐక్యం కావాలని, ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఉద్యోగ రంగాలలో విద్యారంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా మేల్కొని ఈడబ్ల్యూఎస్ వ్యతిరేకంగా ముందుకు కదలాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సేవ్ ద ట్రీ గౌరవ అధ్యక్షులు సాదుల రవీంద్ర బాబు, డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, మాజీ సర్పంచ్ పంజాల రామ్ శంకర్ గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ ఇలాసాగరం వీరస్వామి, బిసి కుల గణన మండల కన్వీనర్ మార్త రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐలయ్య, కాంగ్రెస్ నాయకుడు కొలిపాక సారయ్య, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, బండ కిషన్, మేకల రవీందర్, తునికి వసంత్, రావుల పుల్లాచారి, ఎం. రమేష్ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన విద్యుత్ సేవలందించడమే లక్ష్యం

**- ఎస్ఇ రమేశ్‌బాబు**

**సూర్య, కరీంనగర్ టౌన్**



రైతుల సంక్షేమం కోసం నాణ్యమైన విద్యుత్ సేవలందించడంపై కృషి చేస్తున్నామని కరీంనగర్ సర్కిల్ ఎస్ఇ ఎం.రమేశ్‌బాబు తెలిపారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వ్యవసాయ సర్వీసులు 10% పెరిగి ఇప్పటివరకు 1094 మంజూరు చేశామని తెలిపారు.రైతులకు చేరువగా ఉండేందుకు "పొలంబాట" కార్యక్రమం ద్వారా లూజ్ లైన్లు, వంగిన పోల్‌లు, మధ్య స్తంభాల మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మోటార్ల మన్నిక పెరగడానికి కెపాసిటర్ల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగులో అందజేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులకు కొత్త వాహనాలు, ఎస్పీఎం షెడ్‌లు ఏర్పాటు చేశామన్నారు.వేసవిలో లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని 363 ట్రాన్స్ఫార్మర్లు అమర్చామని, రూరల్ ప్రాంతాల్లో 48 గంటల్లో ట్రాన్స్ఫార్మర్లు మార్చుతున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యల కోసం రైతులు 1912 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## సిపిఐ నాయకుడిని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య, కరీంనగర్**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు నాయక్‌పై మంగళవారం ఉదయం మలక్ పేట లోని శాలివాహన పార్కులో కళ్ళల్లో కారంపొడి చల్లి కాల్పులు జరిపి హత మార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో



ప్రభుత్వాన్ని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీలో క్షేత్ర స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి నాయకునిగా అంచలంచలుగా చందు నాయక్ ఎదిగారని,నమ్మిన సిద్ధాం తం కోసం పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవా డని అలాంటి నాయకుడిని దుర్మార్గులు కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మరణించడం దారుణమని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దుండ గులను వెతికి పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పి.హెచ్.సి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపులు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ ఐ హెచ్ సి ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఇందులో భాగంగా బీపీ షుగర్ టిబి హెచ్ఐవి హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా ఐసిటిఎస్ విభాగం పాల్గొని పరీక్షలు, కౌన్సిలింగ్ చేశారు. ఇందులో 30 సంవత్సరాల పైబడ్డ వాళ్లకు బీపీ షుగర్ టెస్టులు చేసి మందులు పూర్తిగా అందించారు.



ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్, లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ నిక్కత్ ఫిర్దోస్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, ఎం.ఎల్.హెచ్.పి రోజా, సిహెచ్ఓ శ్యామల విజయశ్రీ, బాలశౌరి, శ్రీనివాస్, రోజా రాణి, సునీత, అజీజ్ ఈఎన్ఎంలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యాలయానికి అవసరమైన వసతులు కల్పించండి

**- కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలోని అన్ని విభాగాల్లో సరైన వసతులు,సౌకర్యాలు కల్పించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కార్యాలయ ఆవరణలోని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, సానిటేషన్, రెవెన్యూ, పౌరసేవా కేంద్రం, బర్త్, డెత్, అకౌంట్స్, రికార్డు విభాగాలు తదితర విభాగాలను సందర్శించి పరిస్థితి సమీక్షించారు.ప్రతి సెక్షన్‌కు చాంబర్లు, ఫర్నిచర్, మంచినీటి వసతి, టాయిలెట్లు శుభ్రత, రిపేర్లు, పేయింటింగ్ వంటి అవసరాలను వెంటనే తీర్చాలని సూచించారు. స్క్రాప్‌ను తొలగించి, సీసీ కెమెరాలు అమర్చే పనులను వేగవంతం చేయాలని ఐసీసీసీ ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, పోలీసు అధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## క్రిప్టో మోసాలను అరికట్టాలి

**- మాజీ మేయర్ సునీల్ రావు డిమాండ్**

**సూర్య, కరీంనగర్**



రాష్ట్రంలో క్రిప్టో కరెన్సీ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని బీజేపి నేత, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన వందల కోట్ల రూపాయలు ప్రజల నుంచి మోసపూరితంగా వసూలు చేసిన వారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని అన్నారు. ఈ మోసాల వెనుక రాజకీయ నాయకుల పాత్ర ఉందన్న వార్తల నేపథ్యంలో పార్టీ బేధం లేకుండా అందరిపై చర్యలు తీసుకోవాలన్నారు. కమీషన్ల ఆశలో ప్రజలు మోసపోవాల్సి వస్తోందని, ప్రాంసరీ పేపర్లు, బ్లాంక్ చెక్కుల ద్వారా మోసాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో జరిగిన క్రిప్టో మోసాల్లో బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. సమావేశంలో బీజేపి నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్లో పిడిపిఎస్ పథకాన్నిఅమలు చేయాలి

**సూర్య, జమ్మికుంట**



కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించబోతున్న పిడిపిఎస్ విధానాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో అమలు చేయాలని కోరుతూ అడితిదారులు కోరారు నీతి ఆయోగ్ సూచనల మేరకు పత్తి రైతులకు మెరుగైన ధరలు అందించడానికి ప్రైస్ డిఫరెన్స్ పేమెంట్ స్కీమును కేంద్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నది ఇందుకోసం తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ మార్కెట్లుగా ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ మార్కెట్లను ఎంపిక చేసింది జమ్మికుంట మార్కెట్ కూడా తెలంగాణలో అతి ముఖ్యమైన మార్కెట్ అని గత ఏడాది ఐదు లక్షల క్వింటాల పైగా పత్తి క్రయవిక్రయాలు జరిగాయని అడితి దారులు తెలిపారు జమ్మికుంట మార్కెట్‌ను సైతం ఈ పథకానికి ఎంపిక చేసి అడతిదారుల ఆధ్వర్యంలోనే పథకాన్ని కొనసాగించాలని కోరుతూ మార్కెట్ కార్యదర్శి మల్లేశంకు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో అడతిదారుల సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు పలువురు సభ్యులు పాల్గొన్నారు

## తెలంగాణ బీజేపి అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కరీంనగర్ మాజీ మేయర్, బీజేపి నేత యాదగిరి సునీల్ రావు ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతం, రాష్ట్రంలో బీజేపి శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదగడంలో రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వం కీలకమైందని ఈ సందర్భంగా సునీల్ రావు కొనియాడారు.

